


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 15-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 137 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### సమాజ పరిస్థితులకు తగినట్లుగా

# వైద్య చట్టాలు రావాలి

- సరోగసి నిరోధక చట్టం అమలుకు కృషి
- వైద్యులు వృత్తి విలువలను పాటించాలి
- డాక్టర్లపై రోగుల దాడి తగదు
- గీతం జాతీయ సదస్సులో జస్టిస్ రోహిణి



విశాఖ సిటీః వైద్యం అందించడంలో నిర్లక్ష్యం, చట్టవ్యతిరేకంగా అవయవ మార్పిడి, లింగనిర్ధారణ పరీక్షలు, బలవంత గర్భస్రావం, వాణిజ్య అవసరాలకోసం అద్దెగర్భం (సరోగసి) వంటివి కట్టడి చేయడానికి దేశంలోని న్యాయవ్యవస్థ కొత్త చట్టాలను సమాజ పరిస్థితులకు తగినట్లుగా రూపొందిస్తోందని ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ఓబిసి వర్గీకరణ కమీషన్ చైర్‌పర్సన్ జస్టిస్ జి.రోహిణీ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా మరియు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) సంయుక్తంగా నిర్వహిస్తున్న లా, మెడిసెన్ ఇంటర్ డిసిప్లీనరీ పర్స్‌పెక్టివ్ జాతీయ సదస్సును శుక్రవారం అమె ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. దేశంలోని అమాయక ప్రజలపై బహుళజాతి కంపెనీలు ఔషధ పరీక్షలు నిర్వహిస్తున్న విషయం కోర్టు దృష్టికి రాగానే క్లీనికల్ రీసెర్చ్‌పై సుప్రిం కోర్టు తక్షణం స్పందించిందని, అలాగే మహిళల గర్బదారణపై పునరుత్పత్తి చట్టాలను కఠినతరం చేసిందని అమె తెలిపారు. కొత్తగా పార్లమెంటులో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టానికి (ఎమ్‌టిపి) సవరణలను ఆమోదం కోసం ఉంచారని తెలిపారు. ఈ చట్టం ద్వారా అవివాహిత మహిళలు గర్బం ధరిస్తే చట్ట పరంగా గర్భ స్రావానికి అనుమతించవచ్చునని అమె పేర్కొన్నారు. అలాగే వాణిజ్య అవసరంగా గర్బధారణ (సరోగసి)ని నిరోధించే చట్టం అమలలోకి రానున్నదని అమె తెలిపారు. దేశంలో ప్రజల అవసరాలకు తగిన విధంగా తరువాయి 2లో..

### దీన్ దయాళ్ ఉపాధ్యాయ మెమోరియల్

# దేశ ప్రజలకు అంకితం

- ఫిబ్రవరి 16న వారణాసిని సందర్శించనున్న ప్రధాన మంత్రి
- దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహావిష్కరణ
- మహాకాల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభ సూచిక
- 430 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం
- వాటిని దేశ ప్రజలకు అంకితమివ్వనున్న ప్రధాని



న్యూఢిల్లీః ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజక వర్గమైన వారాణాసిలో 2020వ సంవత్సరం ఫిబ్రవరి 16వ తేదీన ఒక రోజు పర్యటనను చేపట్టనున్నారు. శ్రీ జగద్గురు విశ్వారాధ్య గురుకుల్ యొక్క శతాబ్ధి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రధాన మంత్రి పాలుపంచుకోనున్నారు. 19 భాషలలో శ్రీ సిద్ధాంత్ శిఖామణి గ్రంథ్ యొక్క అనువాద గ్రంథాన్ని మరియు తత్సంబంధిత మొబైల్ యాప్‌ను కూడా ప్రధాని ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు. అనంతరం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ స్మారక కేంద్రాన్ని దేశ ప్రజలకు అంకితం చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా పండిత దీన్ దయాళ్ ఉపాధ్యాయ యొక్క 63 అడుగుల తరువాయి 2లో..




## పుల్వామా దాడి జరిగి ఏడాదైంది

### ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలి

### సర్జికల్ స్ట్రయిక్స్‌తో పాకుకు గుణపాఠం

### వీర సైనికులకు అశ్రునివాళి

జమ్మూ కశ్మీర్‌లో సైనిక బలగాలే లక్ష్యంగా ఉగ్రమూకలు నిరంతరం దాడులకు పాల్పడుతుంటాయి. అయితే, ఏకంగా సైనిక వాహనశ్రేణినే టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు దాడికి పాల్పడి 40 మంది సైనికులను పొట్టనబెట్టుకున్న ఘటన గతేడాది చోటుచేసుకుంది. సరిగ్గా ఏడాది కిందట ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40మంది తరువాయి 2లో..

## పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపాదిత ప్రాజెక్టులపై ఉప రాష్ట్రపతి ఆరా
- పారిశ్రామిక కారిడార్ పనులను వేగవంతం చేయండి
- విశాఖ-చిత్తూరు, హైదరాబాద్-వరంగల్ కారిడార్ ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఆదేశం
- కాకినాడలో ఐఐపీ, ఐఐఎఫ్‌టీ పనుల ప్రగతిపై ఆరా
- గుంటూరులో స్పైస్ పార్క్, రంగారెడ్డిలో ఫార్మాసిటీ అంశాలపైనా చర్చ



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ప్రతిపాదించిన పరిశ్రమలు, ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య, భారీ పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్‌కు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. శుక్రవారం ఉప రాష్ట్రపతి నివాసంలో కేంద్ర మంత్రితోపాటు వాణిజ్య శాఖ కార్యదర్శి, భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపాదిత ప్రాజెక్టుల పనితీరును వెంకయ్య నాయుడు అడిగి తెలుసుకున్నారు. విశాఖపట్టణం-చిత్తూరు మధ్య పారిశ్రామిక కారిడార్ పనుల గురించి, కాకినాడలో ఏర్పాటుచేయ సంకల్పించిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపీ), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ)పైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. తరువాయి 2లో..

## ఏపీ గవర్నర్‌కు గౌరవ డాక్టరేట్




అమరావతి: రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు పంజాబ్‌లోని దేశ్ భగత్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సామాజిక, శాస్త్ర రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికిగాను ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్టు ఆ విశ్వవిద్యాలయం ప్రకటించింది. న్యాయ నిపుణుడిగా, ప్రజాప్రతినిధిగా, రచయితగా ఆయన సమాజానికి విశేష సేవలు అందించారని కొనియాడింది. పంజాబ్‌లోని మండీ గోబింద్‌గర్హ్‌లోని దేశ్ భగత్ విశ్వవిద్యాలయం ఏడో స్నాతకోత్సవం సందర్భంగా ఆ విశ్వవిద్యాలయ కులపతి జోరాసింగ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం ఉండేలా యువత ప్రయత్నించాలని ఉద్బోధించారు.

## వీర సైనికులకు గాన నివాళి




ఆయనొక గాయకుడు .. అంతమాత్రన తన వృత్తికే పరిమితమైపోలేదు. అంతకుమించి దేశం పట్ల తనకున్న ప్రేమను చాటుకోవాలనుకున్నారు . పుల్వామా ఘటనలో అమరులైన 40 మంది వీర జవాన్ల కుటుంబాలను కలుసుకోవాలని సంకల్పించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 61 వేల కిలోమీటర్లు ప్రయాణించి తరువాయి 2లో..




### అక్రమ సంపాదన

# బహిర్గతమైంది

- ఇది కేవలం నామమాత్రమే
- అసలు సోదాలో ఇంకెంత బయటపడుతుందో?
- వైకాపా యంపీ విజయసాయిరెడ్డి విమర్శలు



అమరావతి : ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు టీడీపీ అధినేత పీఏపై ఇటీవల జరిగిన ఐటీ దాడుల్లో రూ.2 వేల కోట్ల బాగోతం బయటపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి ఎంపీ విమర్శలు ఎక్కుపెట్టారు. పీఎస్ ఇళ్లను సోదాలు చేస్తేనే వేల కోట్ల బ్లాక్ మనీ బయటపడింది. బినామీలు, పెంచి పోషించిన కాంట్రాక్టు సంస్థలను తరువాయి 2లో..

## విదేశాలనుంచి అప్పులు తెచ్చి మరీ..

- రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారు
- మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం : ఐటీ సోదాలపై టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్ ఏం సమాధానం చెప్తారని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. చంద్రబాబు మాజీ పీఎస్ వద్దనే రూ. 2 వేల కోట్లు బయటపడితే.. అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో గమనించాలని ప్రజలను కోరారు. చంద్రబాబు, టీడీపీ నేతలు పంచభూతాలను పంచుకుని తినేశారని విమర్శించారు.

చంద్రబాబు చేసేవన్నీ దొంగ పనులని విమర్శించిన బొత్స.. అక్రమ లావాదేవీలపై ఆయన నోరు విప్పాలని సవాలు విసిరారు. చంద్రబాబు రాజకీయ జీవితం ముగిసిందన్నారు. శుక్రవారం విశాఖలో బొత్స మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు, లోకేష్ బినామీలపై ఐటీ సోదాలు జరిగాయి.

విజయవాడ, హైదరాబాద్ సహా ఢిల్లీ, పుణెలలో కూడా సోదాలు జరిగాయి. మొత్తం 40కి పైగా ప్రాంతాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

చంద్రబాబు మాజీ పీఎస్ శ్రీనివాస్ భారీగా అక్రమ లావాదేవీలు చేసినట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడి నుంచి విదేశాలకు.. అక్కడి నుంచి తిరిగి ఇండియాకు లావాదేవీలు జరిగాయని ఐటీ ప్రకటించింది.

చంద్రబాబు పెద్ద అవినీతిపరుడని మేం మొదట్నుంచీ చెబుతూనే ఉన్నాం. రాజధాని పేరుతో టీడీపీ నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. కాంట్రాక్టుల పేరుతో తరువాయి 2లో..

## ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో జవాన్లుకు నివాళులు



భీమునిపట్నం : భారత సైనికులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా దెబ్బకొట్టి కారు బాంబుతో దాడిచేసిన ఘటనలో గత సంవత్సరం 40 మంది వీర జవాన్లు అమరులైనందుకు వారికి ఆత్మ శాంతించాలని మనసా వాచ్చా కోరుకుంటూ భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో నివాలర్పించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తారీకున రిజర్వ్ ఆర్మీ బృందాన్ని జమ్మూ శ్రీనగర్ కి వాహన శ్రేణిలో తీసుకొని వెళ్తుండగా జాతీయ రహదారి పుల్వామా వద్ద ఉగ్రవాదులు కారు బాంబుతో దొంగచాటుగా దాడి చేసారని , ఈ ఘటనలో 40 మంది వీర జవాన్లు వీర మరణం పొందారని. కుటుంబాన్ని సైతం విడిచిపెట్టి దేశ రక్షణకోసం దేశ సరిహద్దులో నిద్రాహారాలు మాని కోట్లమంది భారతీయులకు రక్షణగా ఉంటారని, ఇంతటిమహానుభావులను ప్రతీ భారతీయుడు తనగుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని, వీర మరణం పొందిన ప్రతీ జవానికి ఆత్మశాంతించాలని, వీరి కుటుంబానికి దేవుడు ఎల్లవేళలా తోడూనీడలా ఉండాలని మనసా వాచ్చా కోరుకుంటున్నట్లు గంటా నూకరాజు తెలియజేసారు.అనంతరం అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులతో జై జవాన్ జైజై జవాన్ ఉగ్రవాదం నశించాలి అంటూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి అర్బన్ బీజేపీ అధ్యక్షుడు డా. సత్తరవు వాయునందన రావు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3.15 కు స్థానిక మునిసిపల్ హై స్కూలు లో అర్బన్ బిజెపి నాయకులతో కలిసి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్ల భరత్ కుమార్, రాజారావు, మాజీ వార్డు కౌన్సిలర్ పాసి స్వర్ణలత, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వై.సి.పి. విద్యార్థి యువజన విభాగం ఆద్వర్యంలో కరపత్రాలు పంపిణి



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకారణలో భాగంగా వై.సి.పి. విద్యార్థి , యువజన విభాగం అధ్యక్షుడు భింగి.హరికిరణ్ రెడ్డి,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు,విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు కొయ్య. రామక్రిష్ణ ఆద్వర్యంలో స్థానికులకు గులాబీ పూలు, కరపత్రాల పంపిణి చేసారు .ఈ కార్యక్రమం లో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు. వెంకట్ రెడ్డి, వెంకటేష్ , తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లను మొదళ్ళకి నరికేశారు

### విద్యుత్ అధికారుల నిర్వాకం



కంచరపాలెం : పచ్చటి చెట్లను విద్యుత్ అధికారులు విచక్షణ రహితంగా మొదళ్ళ వరకు నరికేస్తున్నారని జాకీర్ హుస్సేన్ నగర్ కోలని వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు .

ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద ముస్లిం బరేలీ గ్రౌండ్ కు ఆనుకొని ఉన్న పార్క్ లో స్థానికులు హుధుధ్ తుఫాన్ అనంతరం స్వచందంగా పలు మొక్కలను నాటారు .

నేటికీ ఆమొక్కలు పెద్దవి కావడంతో పలువురు పాదచారులు , వృద్దులు అక్కడే సేద తీరుతూ వుంటారు . ఇదిలా వుండగా మెంటినెన్స్ పేరుతో విద్యుత్ అధికారుల నిర్వాకం వలన పార్క్ లో పచ్చదనమే కరువైందని కోలని వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు . ఒక పక్క వేశవి కాలం సమీపిస్తు వుంటే తాము ఎక్కడ సేదతీరాలని పాదచారులు ప్రశ్నిస్తున్నారు . విద్యుత్ తీగలకు అడుగ్గా ఉన్న కొమ్మలు నరికిన తప్పు లేదుకానీ ఎకంగా చెట్లను మొదళ్ళ వరకు తొలగించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు .

ఒక పక్క పచదనం పెంపొందించండని జీవీఎంసీ అదికారులు ప్రచారలు నిర్వహిస్తూవుంటే మరోపక్క ఇలా పెరిగిన చెట్లను ఎక్కడికక్కడ నరికేస్తూ వుంటే అదికారులు ఎటువంటి చర్యలు చేపడుతున్నారని ప్రశ్నిస్తున్నారు .

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



మధురవాడ : పేద మధ్యతరగతి ప్రజలపై ధరల పెంచే బాణాలు వేస్తున్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులుకు లాభాలు చేకూర్చే విధానాలను ఇప్పటికైనా ఆపాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ డిమాండ్ చేసింది. వంటగ్యాస్ ధరను 145 రూపాయల పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మధురవాడ మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మధురవాడ సర్వీస్ రోడ్లో గ్యాస్ బండలు దొర్లించి అనంతరం రోడ్లపై బైఠాయించి నిరసన తెలియజేశారు రాస్తారోకో వలన కొంతసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి డి అప్పల రాజు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం నివాసాలకు సరఫరా చేసే గ్యాస్ 395 ఉన్న ధరను బిజెపి కేంద్రం లో అధికారం చేపట్టిన తర్వాత నేటికి దాదాపు 875 రూపాయలకు పెంచిందన్నారు, సబ్సిడీ పేరుతో బ్యాంకులో వేస్తుందని పేపర్లో ప్రకటన ఇచ్చిన దానికి సంబంధం లేకుండా అతి తక్కువ ఇస్తున్నారని అన్నారు ఏ రకంగా చూసుకున్నా గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. ఇప్పటికైనా గ్యాస్ దారాలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి కొండమ్మ, కే రాము, బి ప్రసాద్,సూరి రాము, కె ఈశ్వర్ రావు,పి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న పలువురు ప్రమఖులు



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని అలనాటి నటి శ్రీమతి వాణిశ్రీ మరియు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డ్ విన్నర్ రిటైర్డ్ ఎస్పీ డీవీ ఎస్ ఎస్ మూర్తి మొదలగు ప్రముఖులుశుక్రవారం నాడుదర్శించుకున్నారు చేరుకున్న వీరికి అలయ అధికారులు ఘనస్వాగతం పలకగా తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## మధురవాడలో అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డులో పలు చోట్ల నాలుగు కోట్ల లభైఎనిమిది లక్షల రూపాయల ప్రణాళికలు తో వివిద పనులకు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేసారు, ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ కేవలం ఐదు నెలల్లో జగనన్న ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకుపోతుందని ఇప్పటికే ఇచ్చిన హామీలు 80 శాతం పూర్తి చేశామని అలాగే వికేంద్రీకరణ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి గాను మూడు రాజధానులు అమలకు మండలం ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు మోకాలడ్డుతున్నారని ఆరోపించారు, గత ప్రభుత్వంలోని మంత్రులు దోపిడీ దారుల్లాగా మరి రాష్ట్రాన్ని దోచుకొన్నారని యెద్దవా చేసారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాజధాని అవసరం పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో జోన్ వన్ జోనల్ కమిషనర్ బి రాము, ఎంఆర్ఓ నరసింహమూర్తి, లవ్-ఎన్-కేర్ మినిస్ట్రీస్ అధినేత పి.యేసుపాదం, ఐదవ వార్డ్ మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, నాలుగో వార్డ్ అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, ఐదో వార్డ్ వైసీపీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పాతిన ఎల్లాజీ, పిళ్ళా సత్యనారాయణ, పిళ్ళా రమణ, మహిళా నాయకురాలు వరలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాసనసభాపతి, రాష్ట్రమంత్రులు ఉద్దానం పర్యటన

శ్రీకాకుళం : రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖామాత్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), రాష్ట్ర రహదారులు,భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ ఉద్దానం ప్రాంతంలోని డయాలసిస్ కేంద్రాలను నేడు సందర్శించనున్నారు.

శనివారం ఉదయం 10.00 గం. లకు రాష్ట్ర శాసనసభపతి, మంత్రులు పలాసలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శిస్తారు. 10.30 గం.లకు డయాలసిస్ కేంద్రంలోని కిడ్నీరోగులను పరామర్శించి వారితో ముచ్చటించ నున్నారు.అనంతరం పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కు చేరుకొని తనికీ చేస్తారు.ఉదయం 11.15 గం.లకు పలాస లోని బొడ్డపాడుకు చేరుకుంటారు.

అనంతరం కిడ్నీ రోగులను సందర్శించి వారితో ముచ్చటిస్తారు.

మధ్యాహ్నం 1.45గం. లకు సోంపేట సి.హెచ్.సి చేరుకొని అక్కడ ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం కిడ్నీ రోగులను సందర్శించి వారితో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 2.15 గం.లకు సోంపేట సి.హెచ్.సిలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొననున్నారు.

మొదటి పేజీ తరువాయి

## సమాజ పరిస్థితులకు తగినట్లుగా వైద్య చట్టాలు రావాలి

వైద్యులు, వైద్యసదుపాయాలు లేక పోవడం వల్ల వైద్య రంగంపై వత్తిడి పెరుగుతోందన్నారు. చికిత్స సమయంలో రోగి మరణిస్తే వైద్యులపై దాడికి దిగటం వల్ల వైద్యలకు రోగికి మధ్య ఉండాల్సిన సంబంధాలను దెబ్బ తీస్తుందన్నారు. అసత్య ఆరోపణలతో వైద్యలపై దాడికి దిగితే అందుకు కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. అదే సమయంలో వైద్యులు వృత్తి విలువలను పాటించాలని సూచించారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ వైద్యులు విలువలను పాటించటం ద్వారా రోగికి వారి కుటుంబ సంభ్యులకు నమ్మకం కల్గించాలని, అదే సమయంలో ప్రతి అంశాన్ని దాపరికం లేకుండా చెప్పాలన్నారు. వైద్య పరమైన చట్టాలు పట్టణ ప్రాంతాలలో దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు.

ప్రముఖ ఫోరెన్సిక్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఫోరెన్సిక్ మెడిసిన్ పై ప్రభుత్వ వైద్యులకు, క్రిమినల్ లాయర్లకు అవగాహన పెరగాల్సి ఉందన్నారు. రోగులతో వారికి అందించే వైద్యంపై పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.

గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకుడు డాక్టర్ జి.రాజశేఖర్ కెనడి, జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ పాల్గొని ప్రసంగించారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సదస్సులో వైద్య, న్యాయ రంగాలకు చెందిన నిపుణులు హజరై ప్రసంగించనున్నారు.

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ మెమోరియల్ దేశ ప్రజలకు అంకితం

ఎత్తయిన పంచ లోహ విగ్రహాన్ని కూడా ప్రధాన మంత్రి ఆవిష్కరిస్తారు. ఇది ఈ నేతకు దేశంలో కెల్లా అత్యంత పెద్ద విగ్రహం కానున్నది. ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దడం కోసం 200 మందికి పైగా చేతివృత్తుల వారు గడచిన ఒక సంవత్సర కాలంగా రాత్రింబగళ్ళు శ్రమిస్తూ వచ్చారు. ఈ స్మారక కేంద్రంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవనాన్ని మరియు అప్పటి కాలాన్ని సూచించేటటువంటి రాతి చెక్కడం పనులు కూడా చోటు చేసుకోనున్నాయి. సుమారుగా 30 మంది ఒడిశా చేతి పని వారు మరియు కళాకారులు గడచిన ఒక సంవత్సర కాలంలో ఈ పథకం పనులలో నిమగ్నమయ్యారు.

ప్రధాన మంత్రి తదనంతరం, ఒక సార్వజనిక కార్యక్రమంలో పాల్గొని 30కి పైగా పథకాలను దేశ ప్రజలకు అంకితం చేస్తారు. వీటిలో కాశీ హిందూ విశ్వవిద్యాలయం (బిహెచ్‌యు)లో ఏర్పాటు చేసిన 430 పడకలు కలిగిన సూపర్ స్పెషాలిటి గవర్నమెంట్ హాస్పిటల్, ఇంకా 74 పడకలతో కూడిన మనోరోగ చికిత్స ఆసుపత్రి కూడా ఉంటాయి.

పుల్ వామా దాడిలో అమరులైన వారికి నివాళులను అర్పించిన ప్రధాన మంత్రి గడచిన సంవత్సరంలో ఇదే రోజున జరిగిన భయానకమైన పుల్ వామా దాడిలో ప్రాణాలను కోల్పోయిన సాహసిక మృత వీరులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. "మన దేశాన్ని పరిరక్షించడం కోసం, మన దేశానికి సేవ చేయడం కోసం వారి యొక్క ప్రాణాలను సమర్పించినటువంటి ఈ అమర వీరులు అసాధారణమైన విశిష్ట వ్యక్తులు. భారతదేశం వారి ప్రాణసమర్పణాన్ని ఎన్నటికీ మరచిపోదు" అంటూ ఆయన ట్విటర్ లో వ్రాసిన ఒక సందేశం లో పేర్కొన్నారు. ఆగ్రా-లఖ్‌నవూ ఎక్స్ ప్రెస్ వేలో శుక్రవారం జరిగిన ఒక ప్రమాద ఘటనలో అనేక మంది ప్రయాణికులు చనిపోవడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన దు:ఖాన్ని వ్యక్తం చేశారు.

"ఆగ్ రా-లఖ్ నవూ ఎక్స్ ప్రెస్ వేలో ఒక రోడ్డు ప్రమాద దుర్ఘటనలో పలువురు ప్రయాణికులు మరణించడంతో నేను తీవ్ర శోకార్తుడినయ్యాను. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల సభ్యులకు నా యొక్క తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను" అని ట్విటర్ లో వ్రాసిన ఒక సందేశం లో ఆయన తన మనోభావాలను వెల్లడించారు. "ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరిత గతిన కోలుకోవాలని ఆ ఈశ్వరుడిని నేను ప్రార్థిస్తున్నాను" అని కూడా ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

## పుల్వామా దాడి జరిగి ఏడాదైంది

సైనికులు బలయ్యారు. జమ్ము- శ్రీనగర్ జాతీయ రహదారిపై లేథిపుర (అవంతిపురా సమీపం)లో 2019 ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుంది. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది.

ఆత్మాహుతి దాడికి కశ్మీరీ ఉగ్రవాది ఆదిల్ అహ్మద్ దార్‌ను వినియోగించారు. ఆత్మాహుతి దాడిలో పాల్గొన్న ఆ ఉగ్రవాది కూడా హతమయ్యాడు. పక్కా వ్యూహంతోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినట్టు దర్యాప్తులో తేలింది. సీఆర్పీఎఫ్ వాహనాలను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాది అదిల్ అహ్మద్ దార్, తన వాహనాన్ని జాతీయ రహదారిపై కల్వర్టు పక్క నుంచి కాన్వాయ్‌కి ఎడమవైపు నుంచి ప్రవేశించాడు. జాతీయ రహదారికి అనుబంధ మార్గం నుంచి అవంతీపొర సమీపంలో లాటూ గుండా అతడు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాది, మొదటి బస్సును దాటుకుంటూ ఎడమ వైపు నుంచి ఐదో వాహనాన్ని ఢీకొట్టాడు. ఉగ్రదాడి జరగడానికి ముందు స్థానిక యువకులు దాదాపు 10 నిమిషాల పాటు సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిపై రాళ్లు రువ్వారు. ఈ సమయంలోనే పేలుడు పదార్థాలతో ఉన్న కారును నడుపుకుంటూ వచ్చిన ఉగ్రవాది, సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిలోని ఐదో బస్సును ఢీకొట్టాడు.

## వీర సైనికులకు గాన నివాళి

ఆ కుటుంబాలను కలిసి వారి ఆవేదనను తెలుసుకున్నారు . ఆ అమర జవాన్ల మాతృభూమి నుంచి మట్టి సేకరించి స్మారకం వద్ద సమర్పించి సైనికుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు . ఆయనే బెంగళూరుకు చెందిన ఉమేశ్ గోపీనాథ్ జాదవ్.

గతేడాది ఫిబ్రవరి 14న పుల్వామాలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను పాక్ ముష్కరులు పొట్టనబెట్టుకోవడం యావత్ భారతావనిని తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనకు ప్రతి భారతీయుడూ చలించిపోయాడు. రోడ్లపైకి వచ్చి వారికి నివాళులర్పించారు. బెంగళూరుకు చెందిన ఉమేశ్ గోపీనాథ్ మాత్రం అందుకు భిన్నంగా వారికి నివాళులర్పించాలని నిర్ణయించుకున్నారు . ఆ వీర పుత్రులను కోల్పోయిన కుటుంబాలను ఎలాగైనా కలవాలని గతేడాదంతా ఆ పనిలోనే నిమగ్నమయ్యారు . ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 18 రాష్ట్రాల్లో 81 వేల కిలోమీటర్ల మేర ప్రయాణం చేశారు. బాధిత కుటుంబాలను కలిసి వారి ఇంటి దీనిపై ఉమేశ్ గోపీనాథ్ మాట్లాడుతూ.. పుల్వామా ఘటనలో అమరులైన జవాన్ల కుటుంబాలను కలుసుకోవడం నేను గర్వంగా భావిస్తున్నా. ఆ కుటుంబాల ఆశీస్సులు తీసుకున్నా. పుల్వామా ఘటనలో తల్లిదండ్రులు తమ పిల్లలను ... భార్యలు తమ భర్తలను.. చిన్నారులు తమ తండ్రులను .. మిత్రులు తమ స్నేహితులను కోల్పోయారు. వారి ఇళ్లల్లో, దహనవాటికల వద్ద మట్టిని సేకరించి తీసుకొచ్చాను . అత్యంత పవిత్రంగా భావించిన ఈ పనికోసం ఎవరి వద్దా విరాళాలు తీసుకోలేదు. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పించడమే నా ముఖ్య ఉద్దేశం. సైనికులను గౌరవించే క్రమంలో ఇది నా చిన్న ప్రయత్నం మాత్రమే అని గోపీనాథ్ అన్నారు .

## విదేశాలనుంచి అప్పులు తెచ్చి మరీ..

రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు.

అప్పులు తెచ్చి మరీ దోచుకున్నారు..

చంద్రబాబు దోపిడీకి పాల్పడ్డారనే మేము రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాం. పేదలకు ఇళ్ల పేరుతో కూడా చంద్రబాబు అవినీతి చేశారు. ఎన్నికలకు ముందు 46వేల కోట్ల రూపాయలకు టెండర్లు పిలవడంతోనే చంద్రబాబు బాగోతం అర్థమైంది. రూ. 3239 కోట్ల విలువైన పనులకు రివర్స్ టెండరింగ్‌కు వెళ్తే రూ. 392 కోట్లు మిగిలాయంటే గత ప్రభుత్వ హయాంలో దోపిడీ ఏ స్థాయితో ఉందో అర్థం చేసుకోవచ్చు. పోలవరంలో రివర్స్ టెండరింగ్ ద్వారా సుమారు రూ. 800 కోట్లు ఆదా అయింది. డొల్ల కంపెనీలతో ఏ విధంగా దోచుకోవాలని కుటుంబరావు ప్రణాళిక వేశారు. తన మాజీ పీఎస్ అక్రమాలపై చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు?. చంద్రబాబు తోక పత్రికలు ఎందుకు వార్తలు రాయడం లేదు?. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట. ఈ సారి మేనేజ్ చేయడం కుదరలేదేమో.. మిస్ ఫైర్ అయ్యింది. రూ. లక్షా 95వేల కోట్ల అప్పు చేస్తే.. ఎక్కడెక్కడ ఖర్చు చేశారో చెప్పలేదు. అప్పులు తీసుకొచ్చి మరీ చంద్రబాబు దోచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## అక్రమ సంపాదన బహిర్గతమైంది

జల్లెడ పడితే పది లక్షల కోట్లయినా దొరుకుతాయి. బాబు నెట్ వర్కు చూసి ముంబాయి కార్పోరేట్ సంస్థలన్నీ బిత్తర పోయాయట. ఇప్పుడు బయటకొచ్చింది ఉల్లిపాయ పైపొర మాత్రమే. అంటూ ట్వీట్ చేశారు. అదే విధంగా మహాత్మా గాంధీ లాంటివాడినని కటింగులిచ్చాడు. నిప్పు కణికలు నన్ను చూసి ఈర్షపడతాయని గొప్పలు పోయాడు. అక్రమ సంపాదనను వ్యవస్థీకృతం చేసి 14 ఏళ్ల పాటు విచ్చలవిడిగా దోచుకున్నాడు. వ్యవస్థలన్నిటిని మ్యానేజ్ చేసి తప్పించుకుంటూ వచ్చాడు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని గ్రహించలేక పోయాడు. అంటూ చురకలంటించారు.

## పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

గుంటూరులోని ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సమన్వయం చేసుకుంటూ గుంటూరు జిల్లాలో స్పైస్ పార్క్ ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి సూచించారు. దీంతోపాటుగా.. తెలంగాణలోని హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌పైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల సమీపంలో ప్రతిపాదించిన ఫార్మాసిటీ అంశంపైనా ఉపరాష్ట్రపతి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న ప్రాజెక్టులకు వాటికి నిర్దేశించి సమయంలోగా పూర్తిచేయాలని ఉపరాష్ట్రపతి ఆదేశించారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడి ప్రాజెక్టుల వ్యవహారంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రికి సూచించారు. దీనికి మంత్రి, రెండు శాఖల కార్యదర్శులు సమాధానమిస్తూ.. వీలైనంత త్వరగా పూర్తిచేసేలా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చించి ముందడుగేస్తామన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



సబ్బవరం: డిఎస్ఎన్ఎల్యులో దామోదరం సంజీవయ్య 99 వ జన్మదినోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. సూర్య ప్రకాష్ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం స్సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికీ దర్శనీయం అని ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి ఉన్నత స్థితి కి చేరుకున్నారని, దానివెనుక ఆయన క ృషి, పట్టుదల ఎంతో వున్నదని, విద్యార్థులు,మరియు యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రో. సి.ఎం. రావు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 15, 16 తేదీలలో స.హ.చట్టంపై రాష్ట్ర సమావేశం



గొలుగొండ: ఈ నెల 15, 16 తేదీల్లో సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క సిద్దాంతాలు, ఆశయాలపై భవిష్యత్ కార్యాచరణకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలో అన్ని మండల కమిటీల ప్రతినిధులు, ఆర్టిఐ కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సబ్రిజిస్ట్రార్లుగా తహసీల్దార్లు

గొలుగొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తహశీల్దార్లకు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హోదా కల్పిస్తూ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇళ్లస్థలాలు లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేసేందుకు రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఉగాది నాటికి పేదలకు ఇచ్చే ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు తహసీల్దారు కార్యాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా పరిగణించాలని జిఒలో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

## అంధులకు భోజనాలు పంపిణీ



గాజువాక: అంధులకు భోజనాలు పంపిణీ చేశారు. శుక్రవారం నగరంలో చెల్లిబొయిన శేషు జన్మదిన సందర్భంగా తొట్లగొండ లోని అంధుల ఆశ్రమ పాఠ శాలలో పిల్లలకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సామాజిక చెవ దృక్పథంతో మెలగాలని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అంధులను ఆదరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు చెల్లూరు భాస్కరరావు, విజ్ఞాన మండలి యదవ సంగమ్ అదనపు కార్యదర్శి ఊరుకుటి పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లు



ఉత్తర వాహని ఘాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద జరగబోయే మహాశివరాత్రి సందర్భంగా ఉత్తరవాహిని ఘాట్లను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ దుర్గాలమ్మ రాటోత్సవం



పూర్ణామార్కెట్: స్థానిక పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి రాట మహోత్సవం శుక్ర వారం ఘనంగా జరిగింది. వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య ఈ కార్యక్రమాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే. శిరీష నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ వరకూ ఈ ఉత్సవాలు జరుగుతాయి. 21న మహాశివరాత్రి, 22న జాతరోత్సవం జరుగుతుంది. 29న మారువారం పండుగ జరుగుతుంది. శనివారం శ్రీ అమ్మవారిని తమలపాకులతో అలంకరిస్తారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ శిరీష తెలిపారు. ఉత్సవాల వివరాలు తెలియజేసేందుకు ఆటోలపై స్టిక్కర్స్ అంటిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు గోడపత్రికలను అతికిస్తున్నట్లు వివరించారు. ప్రతీ ఏటా శ్రీ అమ్మవారి వార్షికోత్సవాల సందర్భంగా మహా శివరాత్రి పర్వదినం రోజున అర్ధరాత్రి సమయంలో శ్రీ అమ్మవారి నేత్రోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈనెల 20న తొలేళ్ల ఉత్సవం, ఆరోజు సాయంత్రం 4 గంటలకు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తిరువీధుల్లో ఊరేగిస్తారు. మహా శివరాత్రి ఉదయం 5 గంటల నుండి కుంకుమార్చనలు, దర్శనాలు, శూలాల పండుగ, భక్తులు అగ్నిగుండం త్రొక్కే కార్యక్రమం జరుగుతుంది. 22 ఉదయం 3 గంటల నుండి శ్రీ అమ్మవారి జాతర మహోత్సవం, భక్తులు ఘటాలతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. 29న మారువారం పండుగ రోజున 108 రకాల వంటకాలతో అమ్మవారికి నివేదన జరుగుతుంది. మార్చి 1వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ప్రతీరోజు సాయంత్రం దేవస్థానం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

అమ్మవారి తొలిపూజలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో 1116 రూపాయలు చెల్లించి తగు రశీదు పొందాలి. ఈ రాటోత్సవ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు. ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

## తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలి




నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలో అక్రమంగా తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నాయకులు, పెన్షన్ తొలగింపబడిన బాధితులు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముందుగా అల్లూరి శ్రీరామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ నిరుపేదలైన వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు తొలగించడం అన్యాయమన్నారు. మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని, అప్పటికి ప్రభుత్వంలో చలనం రాకపోతే మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతో సంప్రదించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిబిరంలో మాజీ కౌన్సిలర్లు రావాడ నాయుడు, రుత్తల కృష్ణ, పైల గోవిందు, లాలం మురళిపెన్షన్లు తొలగించబడ్డ బాధితులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణం పూర్తి

కోటవురట్ల: రామచంద్రపురం ఎంపియుపి స్కూల్ అధ్యాపకుల కల తీరింది. ఇక్కడ ఉన్న ఎంపియుపి స్కూల్ సుమారు 80 సెంట్ల పరిధిలో ఆట స్థలంతో పాటు భవనం ఉంది. ఇది ప్రహరీ లేక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు రూ. 10.50 లక్షల ఉపాధి నిధులతో ప్రహరీ నిర్మించారని ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ తెలిపారు.

## అమ్మఒడికి మరో అవకాశం

నాతవరం: మండలంలో అమ్మఒడి రాని వారంతా మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందని నాతవరం ఎంఇఒ టి.అమృతకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో సాంకేతిక లోపం కారణంగా భూములు, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నట్లుగా నమోదు కావడం వల్ల నగదు జమా కాలేదన్నారు.

అటువంటి వారికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని చెప్పారు. స్థానిక గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్ను సంప్రదిస్తే ఎలాంటి రుసుం చెల్లించకుండా సచివాలయంలోనే నమోదు చేస్తారన్నారు. గతంలో తప్పులు పడిన వివరాలను తగిన ఆధారాలతో నిబంధనల ప్రకారం సరి చేసి తీసుకెళ్లి నమోదు చేసుకుంటే అమ్మఒడి నిధులు బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు.

ఈ విషయాన్ని మండలంలోని సీఆర్పీలకు తెలియజేశామని ఆయన వివరించారు.

## పూల్వామా దాడిలో మృతి చెందిన అమరవీరులకు నివాళులు



భీమునిపట్నం: గత ఏడాది ఫిబ్రవరి 14న పూల్వామా దాడి ఘటనలో 40మంది సి.ఆర్.పి.ఎఫ్ సైనికులు పై తీవ్ర వాదులు బాంబు దాడి చేసి బలిచేసారు. అమరవీరులయి ఏడాది అయిన సందర్భంగా శుక్రవారం 3.15కు ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ పాఠశాలలలో, నివాళులర్పించి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా హిందూధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మైలపిల్లి షణ్ముఖ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఫిబ్రవరి 14న జరుగుతున్న ప్రేమికుల రోజును వదిలేసి,తల్లిదండ్రులను దేశాన్ని ప్రేమించాలని కోరారు. దేశం కోసం రాత్రి, పగలు తేడాలేకుండా నిరంతరం పోరాటం చేసి అసువులు పాలైన వీరజవానులకు సెల్యూట్ చేయండని అన్నారు. అలాగే స్థానిక శ్రీ నూకాలమ్మ గుడి సమీపంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ మరియు అంగన్వాడి స్కూల్, సెయింటాన్స్ స్కూల్, సీబీఎం స్కూల్ లలో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులకు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సి.హెచ్ చిన సూర్యనారాయణ పాఠశాలలు యొక్క , ఉపాధ్యాయులు జి. సత్యనారాయణ, గరికిన పరదేశి, ఎం. రమాదేవి, విద్యార్థులు, వై. సి .పి.పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు సమావేశానికి తరలిరావాలి

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు సాకే శైలజానాథ్ విశాఖ పట్టణం రానున్నట్లు భీమిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తెడ్డు రామదాసు చెప్పారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శైలజానాథ్,వర్కింగ్ ప్రెసిడెంట్లు తులసీ రెడ్డి, షేక్ మస్తాన్ విశాఖ పార్టీ కార్యాలయానికి వస్తున్నారని శ్రీకన్య థియేటర్ దగ్గర ఉన్న గ్రాండ్ నందు సమావేశం నియోజకవర్గాల వారీగా రివ్యు నిర్వహించ నున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు, సమావేశానికి హాజరవ్వాలని ఆయన కోరారు.

### మూడు రాజధానులకు మద్దతుగా

## వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులకు మద్దతుగా వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో గులాబి పువ్వులు, కరపత్రాలు మద్దిలపాలెం కూడలి పంపిణీచేసి మూడు రాజధానుల ఆవశ్యకతను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.యస్.ఆర్.సి.పి. విశాఖ నగర అధ్యక్షులు సి.హెచ్.వంశీక్రిష్ణ శ్రీనివాస్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. నగర అధ్యక్షులు వంశీక్రిష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ.వై.యస్.జగన్ మోహన్ రెడ్డిగారు విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించి, ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నారని, కానీ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీవారు అడ్డుపడుతున్నారని అన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల గారు మాట్లాడుతూ విశాఖ ప్రజల ఓట్లతో గెలిచిన తెలుగుదేశం పార్టీ తూర్పు ఎమ్.ఎల్.ఏ. స్థానిక ప్రజల ఓట్లతో గెలిచి, స్థానికులకు వెన్నుపోటు పొడిచి, చంద్రబాబుకు తొత్తుగా వ్యవహరించి ఉత్తరాంధ్రులకు అన్యాయం చేశారన్నారు.

వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షు బి.కాం తారావు మాట్లాడుతూ విశాఖపట్టణంకి పరిపాలనా రాజధాని వస్తే సాఫ్ట్వేర్ కంపెనీలు, ఫార్మ కంపెనీలు వచ్చి అందరికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచిన తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ.,ఎం.ఎల్.సి.లు ఉత్తరాంధ్రకు వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం ఏ.యూ. అధ్యక్షులు బి.మోహన్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు: ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, విద్యార్థి నాయకులు:కె.సుధీర్పాల్, సిహెచ్.క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, మాధవరెడ్డి, రంజిత్, నిషేక్, వెంకటేష్, తరుణ్, శివ, రామ్, తేజ, బాషా మరియు వై.యస్.ఆర్.సి.పి. నాయకులు, మాజీ కార్పోరేటర్లు కృష్ణంరాజు, పీలా వెంకటలక్ష్మీ, తుల్లి చంద్రశేఖర్ యాదవ్, బోని శివరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎ.ఎ, ఎన్.ఆర్ .సి, ఎన్.పి.ఆర్ లను కేంద్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలి

### రాజ్యాంగ పరిరక్షణ కమిటీ నేతృత్వంలో ముస్లిం సోదరుల శాంతి ర్యాలీ




కంచరపాలెం : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సి.ఎ.ఎ, ఎన్.ఆర్ .సి, ఎన్.పి.ఆర్ చట్టాలను తక్షణమే వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కమిటీ నేతృత్వంలో పెద్దూరు మజీద్ ఎ క్యూబ, చిన్నూరు మజీద్ ఎ నూర్, అక్కయపాలెం జాతీయ రహదారికి అనుకొని ఉన్న తాజ్ బాగ్ మజీద్ ల ఆధ్వర్యంలో శుక్రవారం మద్యాహ్నం జుమ్మా నమాజ్ ఆచరించిన ముస్లిం సోదరులు అక్కయ్యపాలెం కూడలిలో భారీ శాంతి ర్యాలీ చేపట్టారు. ఆయా మసీదుల నుండి పెద్ద సంఖ్యలో ముస్లిం లంతా జాతీయ జెండాలను చేత పట్టుకోని కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సి.ఎ.ఎ, ఎన్.ఆర్ .సి, ఎన్.పి.ఆర్ చట్టాలను వెంటనే రద్దుచేయాలంటూ నినాదాలు చేస్తూ అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ కూడలికి చేరుకొన్నారు.ఇక్కడి నుండి ర్యాలీ గా అక్కయ్యపాలెం జాతీయ రహదారి వరకు తరలివెళ్లి తిరిగి మహారాణి పార్లర్ కూడలికి చేరుకొన్నారు. ఈ ర్యాలీ నుద్దేసించి హైదరాలి సింకా మాట్లాడుతూ బిన్నత్వం లో ఏకత్వం లౌకిక భావనలు మన రాజ్యాంగ విశిష్ఠతలు కేంద్రప్రభుత్వం పార్లమెంటులో తెచ్చిన కొత్త చట్టం సి.ఎ.ఎ-2019 రాజ్యాంగలోని అధికారణ 8,14,15,21 కు విరుద్ధంగా ఉందన్నారు. ఈ చట్టం ద్వారా మత ప్రాతిపదికపై పౌర సత్వం ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని,దీనికి విరుద్ధంగా చేసిన ఈ నల్ల చట్టం ను మనమంతా ఏక ధాటీగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు .

ఈపవిత్ర భారత భూమి లో ముస్లింలను ఒక్కరినే వేరుపరచి,వారి మనోభావాలను కించపరిచి,వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. మత ప్రాతిపదికన రాజ్యాంగ విరుద్ధంగా తీసుకొస్తున్న కొత్తచట్టలను కేంద్రప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

అదేవిదంగా ఎన్.ఆర్ .సి గాని దేశంలో అమలైతే దేశ ప్రజలు ప్రమాదంలో పడే ఆవకాశం వుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెహమతుల్లా బేగ్ మాట్లాడుతూ ఈ సమస్య కేవలం ముస్లింలకే పరిమితం కాదని,రికార్డులు చూపలేని వారందరికీ ఇది పెద్ద సమస్య అని గుర్తు చేసారు . ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొనేవరుకు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ . షరీఫ్, బర్కత్ అలీ, ఐ .హెచ్ ఫరూకీ, సయ్యద్ ఖాసీం,మహ్మద్ ఇషాక్, షేక్ బాబ్జి భారీ సంఖ్యలో ముస్లింలు,ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

### బీసీ వసతిగృహాలలో 10వతరగతి పరీక్షలలో

## శత శాతం ఉతీర్ణత సాధించడానికి ప్రణాళిక సిద్ధం

*(బిసి సహాయ సంక్షేమ అధికారిని ఎస్. వసంతకుమారి)*



భీమునిపట్నం : పదవతరగతి పరీక్షల్లో శత శాతం ఉతీర్ణత సాదించేందుకు ప్రణాళిక సిద్దం చేశామని బిసి సహాయ సంక్షేమ అధికారిణి ఎస్. వసంత కుమారి తెలిపారు.శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లో ఎనిమిది ప్రి మెట్రిక్ హాస్టల్ ఉన్నాయని అన్నారు. ఇందులో 125 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరు అవుతున్నారని తెలిపారు. వీరికి సాయంత్రం వేళలో ట్యూటర్ లతో ఆగ్లం, సైన్సు, గణితం ప్రత్యేకముగా తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. అలాగే హాస్టల్స్ మరమ్మత్తుల కోసం విడుదల అయిన రూ. 12లక్షల తో త్వరలో పనులు చేపడుతున్నామని ఆమె చెప్పారు.

# విజయభాను సంపాదకీయం

## రెండు దేశాల మధ్య పెరుగుతున్న స్నేహబంధం

ట్రంప్ భారత పర్యటన ఇరువురు నాయకులకు హర్షాతిరేకాన్ని కలిగిస్తున్నప్పటికీ, ఉభయ దేశాల స్నేహసంబంధాలను దృఢపరుస్తుందా? వాణిజ్య, రాజకీయ సంబంధాల్లో విభేదాలకు పరిష్కారాలను సూచిస్తుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. అంతర్జాతీయ సంబంధాలలో అమెరికానే అత్యంత దుందుడుకుగా వ్యవహరిస్తున్నది. అందులో ట్రంప్ మిత్రదేశాల మనోభావాలను ఏ మాత్రం లక్ష్య పెట్టరు. ఈ విషయంలో యురోపియన్ దేశాలే ఇబ్బంది పడుతున్నాయి. వాణిజ్య రక్షణ రంగాలతో పాటు అంతర్జాతీయ సంబంధాల విషయంలో కొంత నిక్కచ్చిగా వ్యవహరించడమే మంచిది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెల 24వ తేదీ నుంచి రెండురోజుల పాటు మన దేశంలో పర్యటించడం ద్వైపాక్షిక సంబంధాలలో ప్రాధాన్య ఘట్టమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ట్రంప్ తొలిరోజు గుజరాత్‌లో పర్యటించి మరుసటి రోజు ఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకించి యూరప్‌లో మతవాద, జాత్యహంకార వాదనలు ప్రబలుతున్న సందర్భమిది. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ ఇదే కోవకు చెందిన నాయకులు కనుక వీరిద్దరి మధ్య గాఢానుబంధం పెనవేసుకున్నది. మన దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగడానికి ముందు 2019 సెప్టెంబర్‌లో అమెరికాలో 'హౌడీ మోదీ' సభ ఏర్పాటైంది. ఇప్పుడు అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రచారం సాగుతున్న సందర్భమిది. తనకు లక్షలాది మందితో ఘనస్వాగతం లభించబోతున్నదని ట్రంప్ గొప్పగా చెప్పుకుంటున్నారు. 'హౌడీ' (కుశల ప్రశ్న) మాదిరిగానే గుజరాత్‌లో ట్రంప్ కోసం 'కెమ్ చో ట్రంప్' పేర సభ నిర్వహణ కోసం మోదీ ఏర్పాట్లు చేస్తున్నారు. విమానాశ్రయం నుంచి సభాస్థలి వరకు భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. 1959లో నెహ్రూ హయాంలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు ప్రజా స్వాగతం పలికిన తర్వాత మళ్ళా ఇటువంటి ఏర్పాట్లు చేయడం ఇదే మొదటిసారి. ఇది రెండు దేశాల మధ్య పెరుగుతున్న స్నేహబంధం కన్నా ఇరువురు నాయకుల భావ సారూప్యాన్ని ఎక్కువగా సూచిస్తున్నది. మొదటిరోజు గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్‌ను గాంధీజీ సబర్మతి ఆశ్రమ సందర్శనకు తీసుకుపోతారు. ప్రజల ఉద్వేగాలను రెచ్చగొట్టి అధికారానికి వచ్చిన ట్రంప్‌ను మోదీ అహింసా ప్రవక్త అయిన గాంధీ ఆశ్రమ సందర్శనకు తీసుకుపోవడం విశేషమే. ట్రంప్ పర్యటన నేపథ్యంలో భారత్ అమెరికా నుంచి హెలికాప్టర్ల కోసం ఇరువై ఐదు వేల కోట్ల రూపాయల మేర భారీ కొనుగోలు ఒప్పందాన్ని ఖరారు చేసినట్టు తెలుస్తున్నది. ఒకప్పుడు రక్షణ రం గంలో రష్యా ప్రధాన సరఫరాదారుగా ఉండేది. కానీ ఇటీవలికాలంలో అమెరికా నుంచి కొనుగోళ్ళు భారీగా పెరిగిపోతున్నాయి. ట్రంప్ పర్యటన ఖరారు కాగా నే అమెరికాలోని రెండు పార్టీలకు చెందిన నలుగురు సెనేటర్లు కశ్మీర్, మానవహక్కుల అంశాలను లేవనెత్తడం గమనార్హం. వీరు అమెరికా విదేశాంగ మంత్రికి రాసిన లేఖలో కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితుల పట్ల ఆందోళన వెలిబుచ్చారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని కూడా ప్రస్తావించారు. ఈ లేఖ రాసిన వారిలో ట్రంప్ కు సన్నిహిత సెనేటర్ లిండ్సే గ్రాహం కూడా ఉన్నా రు. అమెరికాలోని సెనేటర్లకు నిజంగా పౌరహక్కుల పట్ల అంత నిబద్ధత ఉంటే తమ దేశంలోనే అల్ప సంఖ్యాక వర్గాల పరిస్థితిని చక్కదిద్దవచ్చు. అమెరికా సైన్యాలను మోహరించిన పశ్చిమాసియా దేశాలలో, ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితిని పట్టించుకుంటే, భారత్ వైపు చూసేంత తీరుబడికూడా దొరుకదు. కానీ తమ వాణిజ్య ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి పౌర హక్కుల సమస్యను లేవనెత్తి బెదిరించడం వీరికి అలవాటుగా మారింది. అయితే సెనేటర్ల ఆరోపణల్లో నిజాయితీ లేనప్పటికీ, మన దేశంలో పరిస్థితులను మనం చక్కదిద్దుకోకూడదని కాదు. భారత్‌కు ప్రజాస్వామ్య దేశంగా ఉన్న ప్రతిష్ఠకు ఇటీవల మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మచ్చ తెస్తున్న మాట వాస్తవం. ప్రజాస్వామిక సూత్రాలను పాటించకపోతే అంతరంగికంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడటమే కాదు, అంతర్జాతీయంగా కూడా ఇబ్బందులు ఎదురవుతాయని మోదీ ప్రభుత్వం గ్రహించాలె.

## సైనికుల సేవలు, త్యాగాలు గొప్పవి

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు జె.నివాస్



శ్రీకాకుళం: సైనికుల సేవలు, త్యాగాలు గొప్పవని జిల్లా కలెక్టరు జె. నివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ మార్గ్ ఇండియా ఫౌండేషన్, చిక్కోలు సేవా సైన్యం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబిలీ హాల్లో పుల్వామా అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జె నివాస్ అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు జె. నివాస్ మాట్లాడుతూ ఈ రోజు ఇండియా కు బ్లాక్ డే అని పేర్కొన్నారు. పుల్వామా తీవ్రవాదదాడిలో 40 మంది వీర సైనికులు అమరులయ్యారని వారి త్యాగం మరువలేనిదని, ఈ కార్యక్రమం శ్రీకాకుళం లో జరుపుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి దాదాపు 16 వేల మంది సైన్యం లో సేవలు అందిస్తున్నారని, ఎక్కువ మంది ఒక జిల్లా నుండి సైన్యంలో చేరిన ఘనత మన జిల్లాదేనని తెలిపారు. సైనికుల సేవలు, త్యాగాలు గొప్పవని, ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాంతాల్లో దేశ సేవ పరమావధిగా పనిచేస్తున్నారని తెలిపారు. సైనికులు దేశాన్ని కాపాడుతున్నారని, వారి స్ఫూర్తితో దేశ సౌభాగ్యం కోసం మనం పనిచేయాలన్నారు. దేశం కోసం పనిచేయుటకు సైనికుడే కానక్కరలేదని, గ్రామాల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించినప్పుడే సైనికులకు మనం ఇచ్చే నిజమైన గౌరవం అని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రముఖ న ృత్య దర్శకులు రఘుపాత్రుని శ్రీకాంత్ దర్శకత్వంలో ఎన్ సి ఎస్ పాఠశాల విద్యార్థులు వీర సైనిక గాధను తెలియజేసే న ృత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పివిఎస్ రామ్మోహన్ తన ఫౌండేషన్ తరపున సైనిక సంక్షేమానికి రూ.40 వేల చెక్ ను అందజేశారు. ఎన్.సి.సి. కేడెట్లకు జిల్లా కలెక్టర్ జ్ఞాపకలను బహుకరించారు. ఆర్ట్స్ కళాశాల ఎన్.సి.సి. అధికారి పోలినాయుడు, మద్రాస్ రెజిమెంట్ సుబేదార్ డి.జగన్నాథ రావు , ఎన్.సి.సి. అధికారులకు సత్కరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.జనార్దన నాయుడు , రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన రావు, గాంధీ మార్గ్ ఫౌండేషన్ అధ్యక్షులు సురంగి మోహన రావు ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తేజ పూరిత ఉపన్యాసాలను అందించారు. గాంధీ మార్గ్ ఇండియా ఫౌండేషన్, చిక్కోలు సేవా సైన్యం వ్యవస్థాపకులు శాస్త్రి పుల్వామా ఘటన, సైనిక సేవలను గూర్చి వివరించారు. కార్యక్రమంలో డా. డి.విష్ణు మూర్తి, పివి ఎస్ రామ్మోహన్, డా జామి భీమ శంకర రావు, బరాటం లక్ష్మణ రావు, స్వీప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రమణ మూర్తి, కళాశాల అధ్యాపకులు పైడితల్లి రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం జవాన్లుదేశం కోసం జవాన్లు చేసిన త్యాగాలు మరువలేనివి....

జనసేన పార్టీ ఉత్తరనియోజకవర్గం నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్




కంచరపాలెం : దేశ రక్షణకు జవాన్లు చేసిన త్యాగాలు మరువలేనివని జనసేన పార్టీ ఉత్తరనియోజకవర్గం నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అన్నారు . గతేడాది 2019 సంవత్సరం లో జరిగిన పుల్వామా లో భారత సైనికుల స్థావరాలపై జరిగిన దాడిలో మరణించిన 40 మంది అమర జవాన్ లకు నివాళులు అర్పించారు . ఈమేరకు అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారి వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో పాల్గున్న ఆమే ఈసందర్బంగా మాట్లడుతూ విధినిర్వహణలో అమరులైన సైనికులు బారత దేశానికి ఆదర్శ ప్రాయమన్నారు. దేశం కోసం జవాన్లు చేసిన త్యాగాలు ను గుర్తించి వారిని స్మరిస్తూ మన భావితరాలకు వారి సేవ ను , వారి కుటుంబాలకు రక్షణ గా 130 కోట్ల దేశ ప్రజలు ఉంటారని విశ్వాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గున్న జనసేన పార్టీ నాయకుడు బొడ్డేపల్లి రఘు గారు మాట్లాడుతూ దేశ రక్షణ లో శత్రువులకు భారత ఆర్మీ ధీటుగా జవాబు చెవుతున్నారని, వారి విధి నిర్వహణలో 40 మందీని మానవ బాంబు తో పేల్చిన ఫూల్వామా ఘటన ను దేశ ప్రజలు మర్చిపోరని , వారిని సదా స్మరించుకుని , కాశ్మీర్ లో రాత్రి పగలు తేడా లేకుండా దేశ రక్షణ లో భాగస్వామ్యం అయిన వారికి జనసైనికులు , దేశ ప్రజలు , అభిమానులు, ప్రజలు అందరూ పాదాభివందనం చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు జవాన్ల ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్థిస్తూ అక్కయపాలెం అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారి మీదగా మహారాణి పార్లర్ కూడలి వరకు జవాన్ల స్మృతి ర్యాలీ నిర్వహించారు .కార్యక్రమంలో సినీయర్ నాయకులు విఠల్ , జనసైనికులు పి. పరమేష్, కృష్ణమరాజు, మోహన్ శివరాం, సతీష్ , అనిల్, శాంత కుమార్, ఆంటోనీ, భాషా, స్కూల్ విద్యార్థులు, జనసేన ఉత్తర నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రత్నగిరిపై షాపులలో ప్లాస్టిక్ కవర్లు నిషేధం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపైన గల షాపులు మరియు క్యాంటీన్ నందు ప్లాస్టిక్ కవర్ల విషయమైసివిభాగం సిబ్బంది శుక్రవారం తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా వారు ప్లాస్టిక్ కవర్లను వినియోగించ రాదని రత్నగిరిపై గల యవన్మంది లైసెన్స్ దారులకు తెలియజేసారు.ప్లాస్టిక్ కవర్లు వినియోగించినట్టు గుర్తించిన యడల రూ.10,000/- వరకు అపరాధ రుసుము విదించబడునని తెలియచేస్తూ అవసరమైన చో తీవ్రతను బట్టి లైసెన్స్ కేన్సిల్ చేయబడునని తెలియజేసారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు

## కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

- జిల్లాపరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ కొట్యాడ అప్పారావు



అనంతగిరి రూరల్ : జరగబోయే స్థానిక సంస్థల తెలుగుదేశం పార్టీ గెలుపునకు పార్టీ కార్యకర్తలందరూ కలిసి పనిచేయాలని ఆయన శుక్రవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి కార్యకర్తలందరూ పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మోస్య జోగులు మాట్లాడుతూ ప్రభుత్వం తొలగించిన పింఛన్లను అలాగే రేషన్ కార్డులను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతంలో 10 ఎకరాలు భూమి ఉన్నా వ్యవసాయానికి పనికిరాదని కార్డులు తొలగించటం అన్యాయమని అని ఆయన తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం అందరూ కష్టపడాలని అత్యధిక స్థానాలు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు దోనూ. కృష్ణ. లక్ష్మణ్. జన్ని అప్పారావు. దయానిధి. అహ్మద్. ఆనంద్ బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు రాజధానులు

యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు



అచ్యుతాపురం : సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలని మూడు రాజధానులు ఏర్పాటుకు కృషి చేస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) అన్నారు . శుక్రవారం అచ్యుతాపురంలో పరిపాలన వికేంద్రీకరణను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన గులాబీ పువ్వులు , కరపత్రాల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ రాజధానితో ఉత్తరాంధ్ర అభివ ృద్ధి చెందుతుందన్నారు . ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు అధికార వికేంద్రీకరణకు అడ్డుపడుతున్నారన్నారు . వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నర్మాల కుమార్ , దేశంశెట్టి శంకరరావు , భీముని వెంకటేశ్వరరావు తో పాటు అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పంచాంగం

| మాసం : మాఘ; తిథి : సప్తమి రా.10.14; స్వాతి ఉ.11.40; సా.వ.4.58ల 6.29. | శనివారం 15-02-2020 |
| --- | --- |

**మేషం** : వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. క్రయ విక్రయ రంగాల లోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాటపడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి.

# శ్రీ రామ నామ స్మరణంతో జగదానందం



సంకీర్తన

భారత ఇతిహాస చరిత్రలో శ్రీరామచంద్రుడిది ప్రత్యేక స్థానం. ఒక పరిపూర? మానవుడిగాసాక్షాత్తు శ్రీ మహావిష్ణువే అవతరించిన రూపమది. పిత ృవ్యాక్య పరిపాలకుడిగా, ఏకపత్నీవతుడిగా, సకల గుణాభి రాముడిగా, కరుణా పయోనిధిగా, అగ్ర జుడిగా, తండ్రిగా, ప్రజాపాలకుడిగా ... ఇలా ఏ రూపంలో చూసిన సకల గుణాలు శ్రీరామునిలో కనిపిస్తాయి. చైత్ర మాసంలో నవమినాడు శ్రీరామనవమి పర్వదినం వస్తుంది. శ్రీమహావిషు?వు దశావతరాల్లో త్రేతాయుగంలో శ్రీరాముని అవతారంలో దశరథ, కౌసల్యకు ప్రథమ పుత్రుడిగా జన్మించాడు.త్రమాసమంటే లేలేత మామిడి కాయలు పండే కాలమది. వసంతరుతువులో చైత్ర మాసంలో నవమి నాడు పునర్వసు నక్షత్రంలో శ్రీరామ చంద్రప్రభు భువిపై అడుగుపెట్టారు. మానవ జీవితమంటే ఎలా వుండాలో ఆయన ఆచరణలో చూపించారు. విద్యార్థిగా, యువరాజుగా, తండ్రి మాటను ఆలకించి వనవాసానికి వెళ్లడం, వానరులతో స్నేహం, లంకా విజయం... తదితర ఘట్టాల్లో ఆయన ప్రదర్శించిన తీరు అనన్యం. ప్రాణసఖి సీత అన్వేషణలో కూడా ఎలాంటి ఆగ్రహానికి లోను కాకుండా వుండటం ఆ నిండు వ్యక్తిత్వానికి నిదర్శనం. తనసేవలో అలరించిన ఆంజనేయునికి సముచితస్థానమివ్వడం ఆ కోవలోనిదే.



**DISTANCE EDUCATION**
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

**నటీనటులు కావలెను**
ఫిబ్రవరిలో షూటింగ్ జరిగే టెలిఫిల్మ్ & షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు నూతన నటీనటులు కావలెను. ఆసక్తిగల వారు ఫోటోలతో సంప్రదించగలరు.
72889 19468

# ఏజెన్సీలో ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లు గిరిజనులకే ఇవ్వాలి

## - రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లో సురేంద్ర




అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం,డుంబ్రిగుడ, మండల కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని (CAA,NRC)కు వ్యతిరేకంగా శుక్రవారం డుంబ్రిగుడా మండలంలోని అరకు సంతలో ప్రసారం చేస్తూ సంతకాలు సేకరణ చేయడమైనది. గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లోసురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా గ్రామ,గ్రామన ప్రచారం చేస్తూ పౌరసత్వ సవరణ చట్టాన్ని (CAA,NRC) ని వ్యతిరేకంగా మరియు 1/70 పటిష్టంగా అమలు చేయాలని, పొడుభూములకు పట్టాలు ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గిరిజనులకే సీట్స్ రేర్వేషన్స్ కల్పించాలని తదితర డిమాండ్లపై గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ చేయడం జరిగింది. శుక్రవారం అరకు సంతలో ప్రచారానికి, సంతకాల సేకరణ కార్యక్రమానికి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు కిల్లో సురేంద్ర ప్రారంభించడము జరిగింది.

ఈ కార్యక్రమంలో గిరి జన సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని (CAA,NRC) కు వ్యతిరేకంగా ఈరోజు డుంబ్రిగుడా మండలంలోని అరకు సంతలో ప్రసారం చేస్తూ సంతకాలు సేకరణ చేయడమైనది. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లోసురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాపితంగా గ్రామ,గ్రామన ప్రసారం చేస్తూ పౌరసత్వ సవరణ చట్టాన్ని (CAA, NRC) ని వ్యతిరేకంగా మరియు 1/70 పటిష్టంగా అమలు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలలో గిరిజనులకే సీట్స్ రేజెర్వేషన్స్ కల్పించాలని తదితర డిమాండ్ పై గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ చేయడం జరుగుతుంది. శుక్రవారం అరకు సంతలో ప్రసారానికి, సంత కాలు చెకరణ కార్యక్రమనికి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిల్లోసురేంద్ర ప్రారంభించడము జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.సూర్యనారాయణ. సిఐటియు కార్యదర్శి. ఎస్బి పోతూరాజు. మండల గిరిజన సంఘం నాయకులు పి.ధోన్ను. కె.రామకృష్ణ పాల్గొన్నారు. సభ్యుడు టి.సూర్య నారాయణ. సిఐటియు కార్యదర్శి.ఎస్బి పోతూరాజు, మండల గిరిజన సంఘం నాయకులు.పి.ధోన్ను. కె.రామకృష్ణ పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైరవిహారం

## - దేవరాపల్లిలో 13 మందికి తీవ్ర గాయాలు - ఒకరి పరిస్థితి విషమం

దేవరాపల్లి : మండల కేంద్రంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసి స్థానికులను భయబ్రాంతులకు గురిచేసింది. శుక్రవారం ఉదయం ఒకేసారి ఎనిమిది మందిని గాయపరిచింది. అందులో ఒకరి పరిస్థితి విషమం కావడంతో విశాఖ కె జి హెచ్ కు తరలించారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరాపల్లిలో పిచ్చి కుక్క ఎనిమిది మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిసింది. ఈ దాడిలో దేవరాపల్లికి చెందిన గొర్లి పాత్రు నాయుడు (40)పరిస్థితి విషమించడంతో విశాఖ కె జి హెచ్ కు తరలించారు. కోరుకొండ రేణుక (10), కాటపల్లి రిసేశ్వర్ (3), పా రిశెట్టి దేముడు నాయుడు (24), సి హెచ్. వెంకటలక్ష్మి (35)ఆశా కార్యకర్త, వారిది అచ్చిబాబు (40)వి. దేవి (19), బేత పూడికి గ్రామానికి చెందిన దొడ్డి దేముడమ్మ (55) రెడ్డి దేముడు బాబు (35)మల్లవలస దేముడు (62)ఎస్. శివ కుమార్( 22)చీర నారాయణమ్మ (40)పోతల సోమి నాయుడు (45)లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరికి దేవరాపల్లి పి హెచ్ సి వైద్యాధికారి ఎస్. లలితా వైద్య పరీక్షలు చేశారు. ఇదే నెల 6 న మరో ఆరుగురు కుక్కల దాడిలో గాయపడ్డారు.

చివరకు గ్రామస్తులు పిచ్చి కుక్కను వెంటాడి హతమార్చడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు దేవరాపల్లిలో విచ్చలవిడిగా కుక్కలు సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. కుక్కలను నివారించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐ స్టాండ్ ఫర్ ది నేషన్ అన్న ఆదిత్య బిజినెస్ స్కూల్



విశాఖపట్నం : పుల్వామా ఘటన స్మృత్యర్థం దేశం మొత్తం 3.15 ని॥లకు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఐ స్టాండ్ ఫర్ ది నేషన్. ఆర్గనేషన్ సంస్థ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమాన్ని బ్యాడ్జిల రూపంలో విరాళాలు సేకరించి పుల్వామా దుర్ఘటనలో మరణించిన జవానుల కుటుం బాలకు చేరవేశారు. ఈ సందర్భంగా జవానుల ఆత్మ శాంతి కోసం ఏర్పాటు చేసిన సభలో ఆదిత్య బిజినెస్ స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు మౌనం పాటించారు. దేశ జవానుల త్యాగాన్ని విస్మరించరాదని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్వరరావు తెలిపారు.

# వైఎస్ఆర్ బీమా సహాయం అందజేత

దేవరాపల్లి : వైఎస్ఆర్ బీమా సదుపాయం పిల్లల భవిష్యత్ కు సద్వినియోగం చేసుకోవాలని సీతంపేట వైఎస్ఆర్ సిపి నాయకులు గాడి సూర్య నారాయణ, వంటాకు శ్రీనివాసరావు అన్నారు. నాగయ్యపేట పంచాయతీ శివారు సీతంపేట లో ఇటీవలే పరవాడ సింహాచలంఅమ్మ(38) మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులకు వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు.

మిగిలిన సొమ్ము కుటుంబ సభ్యులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర, వైఎస్ఆర్ క్రాంతి పథం యానిమేటర్ రొంగలి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపుకు యానాం విద్యార్థులు ఎంపిక

యానాం : నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపుకు స్థానిక యానం ఎస్టిపిపి జూనియర్ కాలేజీ కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికైనట్టు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఇంటిగ్రిటీ లో భాగంగా మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణంలో మహారాజా నాగపూర్ యూనివర్సిటీ లో ఎన్ ఎస్ ఎస్ వారు నిర్వహించే కార్యక్రమానికి ఎస్టిపిపి జూనియర్ కాలేజీలోని ఐదుగురు విద్యార్థులు, ఐదుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎన్ఎస్ఎస్ నిర్వహించే సాంస్కృతిక, చారిత్రాత్మక కట్టడాలు సందర్శన, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలలో వీరు పాల్గొంటారు.

ఈనెల 17 నుంచి 22 వరకు జరిగే కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ గీద భాను ప్రసాద్ విద్యార్థులతోపాటు పాల్గొంటారు. 15వ తేదీన యానాం నుంచి నాగపూర్ బయలు దేరుతారని పేర్కొన్నారు.

# నడిరోడ్డుపై మహిళలపై దాడి

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

తాళ్ళరేవు : దిశ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నేపథ్యంలో నడిరోడ్డుపై మహిళలపై పట్టపగలు దాడి దాడి చేసిన ఘటన పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేని ఘటన తాళ్ళరేవు మండలం కోరంగి పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది

బాధితురాలు చెప్పిన వివరాల్లోకి వెళితే పెద్ద బొడ్డు వెంకటాయపాలెం చెందిన కాలభైరవ తిని ఆమె భర్త కలాడి సతీష్ ఈనెల 12వ తేదీన పంత్ ఆడి వెంకటేశ్వర్లు ఇంటి ప్రక్కన దారికాచి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై కోరంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగాపట్టించుకోకపోవడంతో శుక్రవారం కలాడి సతీష్ కుటుంబ సభ్యులు రక్ష జాను, రక్షా మధు, రక్షా బైరా స్వామి, కాల్ ఆది నారాయణ మూర్తిలు నా కుమార్తెలు అయిన కలాడి మహేశ్వరి, లోకేశ్వరి తోపాటు కాలడి శేషుకుమారిల పై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై కోరంగి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా సబ్ ఇన్స్పెక్టర్ మమ్ములను చూసి బయటకి వెళ్ళిపోయారు

దాడికి పాల్పడిన వారికి పరోక్షంగా మద్దతు ఇవ్వడం తేట తెల్ల మవుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది నిందితు లను బహిరంగంగా వదిలివేసి మాపై దాడికి ఉష కోల్పోతున్నట్లు ఈ రెండు ఘటనలు రుజువు చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనలపై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపింది.

# ఘనంగా మారికమ్మ తీర్థం



దేవరాపల్లి : మండలంలోని తామరబ్బ పంచాయితీ శివారు చిన సోంపురంలో శుక్రవారం గ్రామ దేవత మారికమ్మ తీర్థం ఘనంగా జరిగింది .భక్తులు ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

ఈ పోటీల్లో 14 జట్లు తలపడ్డాయి. ముందుగా క్రీడాకారులను స్థానిక ఎస్. ఐ పి. నరసింహమూర్తి పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## పెదముషిడివాడ సచివాలయాన్ని
# తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరావు

పరవాడ : మండలములో గల సచివాలయాలును తనిఖీ చేయాలి అని ఉన్నతాఅదికారులు అదేశించారు. దీంట్లోబాగంగా శుక్రవారముపరవాడ మండలము పెదముషిడివాడ గ్రామంలో గలసచివాలయాన్ని మండలస్పెషల్ అఫీషర్ కోటేశ్వరావు తనిఖీ చేసారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రజలునుంచి వచ్చే ప్రతిఫిర్యాదును సచివాలయ సిబ్బంది నమోదు చేయాలని అదేశించారు. స్పందన కార్యక్రమాన్ని నిరంతరము కొనసాగించాలన్నారు. ప్రజలు నుండి వచ్చే ప్రతి అర్జీనీ పరిష్కరించడానికి చొరవచూపాలనీ కోరారు.ప్రభుత్వ పథకాలు రాజకీయాలుకు అతితీంగా లబ్దిదారులు అందరికీ అందించే బాద్యత మీదేనని అన్నారు.రికార్డులును పక్కాగా నిర్వహించాలనీ అదేశించారు. పరిసరాలుపరిశుభ్రముగాఉండేవిదంగా చూడాలనీ తెలిపారు. ప్రతిసచివాలయంలో దివంగతడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిపోటో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యస్ ప్రసన్నకుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో
### అడవిరాజులబాబు పండుగ

నాతవరం : శుక్రవారం నాతవరం గ్రామంలో అడవిరాజులబాబు పండుగను గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. వేకువజాము నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.



## మూడు గ్రామాల్లో రాజులబాబు పండుగ

గొలుగొండ : శుక్రవారం అమ్మపేట, రేఖపల్లి, గింజర్తి గ్రామాల్లో ఈ పండుగ నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు గ్రామస్థులు ఆయా గ్రామాల్లో ఉన్న రాజులబాబు గుడి వద్దకు వెళ్లి మొక్కులు తీర్చుకొని కానుకలు సమర్పించుకోవడం జరిగింది.

**IN THE HON'ABLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**I.A. 174/2019 and 175/2019 in O.S. 348/2018**
Between:
Nakka Prasanth, rep. his mother
Nakka Sanakari ...Petitioner/Plaintiff
And
Nakka Ramana and others ...Respondents/defendants
To
**R11)**
**Korada Ramesh,**
**C/o Korada Mouli Sankar,**
**Opposite Gayathri College,**
**Thota palem, Vizianagaram.**
**NOTICE**
Please take notice that the above named petitioner/Plaintiff filed the above Suit against you for partition the land an extent of Ac.1.60 Cents situated in Survey No.70/1 and 2 of Muddadapeta Village, Dakamarri pancait, Bheemily Mandal and the said matter coming for your appearance in I.A. 174/2019 and 175/2019 and stands posted to **28-02-2020,** therefore you should attend personally or through advocate on **28-02-2020 at 10.30 am** before the above Honourable Court, if you failed to attend, the Honourable court will be decided the matter in your absence.
Visakhapatnam,
Date: 1-2-2020
**G. Parvateeswara Rao**
**Advocate**
**Visakhapatnam**
**Cell No : 8801200039**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**O.S.32/2018**
**Between:**
**Dulla Venkata Ratnam & 2 others ...Plaintiffs**
**And:**
**Vasireddy Jagadamba & 8 others ...Defendants**
**NOTICE**
**To**
**D2)** Pindi Srinivas Rao S/o. Sri Jagannadham Hindu, 52 yrs, 14 Bandaru Street. Jai Jalaram Transport, Near Golla Deva Temple, Girigam, Mumbai.
**D7)** Sahu Suryakantham, Hindu, 54 yrs, V. Madugula, Near MRO Office, Visakhapatnam.
**D8)** stems welfare Association, rep. by its president, Vangada Tirupathi Rao, S/o.late RaJanna, 51 yrs, QTR No.530/D, Sector 8, Ukkunagaram, Visakhapatnam-32.
Please take notice that the above named Petitioner /Plaintiff has instituted the above case against you and the same stands posted to **26-03-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
**M.Satyanarayana**
**Advocate**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**IA 1854/2018 in AS 7/2016**
Between:
Shaik Mehboob Suban & others ...Petitioners
And:
Kadar Bibi ...Respondent
**NOTICE**
**To**
**Kadar Bibi**
**W/o. Noor Ahmmad,**
**D.No.9-9-46/5, Mangapuram colony,**
**Visakhapatnam.**
Please take notice that the above named Petitioner has instituted the above case against you under order 22 Rule 4 of CPC and the same stands posted to **19-03-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
**K.Madhusudhana Rao**
**Advocate**
**Visakhapatnam**
**Cell: 9989012912**

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**MOP 199/2019**
Between: R.Satyavathi ...Petitioner
And:
Chigurukota Jagan Mohan Rao & 5 others ...Respondents
**NOTICE**
To
**R1) Chigurukota Jagan Mohan Rao**
**S/o.Ch.Satyanarayana Rao,Hindu, 39yrs,**
**Driver of the vehicle AP31 BV 2891,**
**R/at.D.No.6-172, Krishna Rayapuram,**
**Purusothapuram, chinnamushidiwada,**
**Visakhapatnam-73.**
Please take notice that the above named Petitioner has instituted the above case against you and the same stands posted to **24.02.2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
**J.P. Naidu**
**Advocate**
**Visakhapatnam**
**Cell: 99668 14314**

# కైరళీ విద్యార్థుల ప్రతిభకు జాతీయస్థాయి గుర్తింపు



దేవరాపల్లి : మండల కేంద్రం లోని కైరళీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కి చెందిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయి లో జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈనెల 11, 12, 13, తేదీలలో కడప జిల్లాలోని రాజంపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కైరళీ హైస్కూల్ కి చెందిన వేచలపు రాహుల్, విజ్జపు వెంకటేష్ , తయారు చేసిన టంగ్ డ్రైవన్ సిస్టమ్ నమూనా జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయడంతో విద్యార్థులు తయారు చేసిన నమూనా జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడంపై పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఇంత వైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థు లకు చక్కని తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయురాలు బి. శివలక్ష్మి, మార్గదర్శకత్వం జాతీయ స్థాయి ప్రతిభ కనబర్చినందుకు ఆమెను అభినందించారు.

# కొత్తపెంటలో మహాశివరాత్రి మహోత్సవాలు

**- కాశీ విశ్వేశ్వర ఆలయాల శిఖర ప్రతిష్ట - ఘనంగా నాగబంధ విగ్రహ ప్రతిష్ట**



దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట గ్రామంలో వెలసియున్న శ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత కాశీవిశ్వేశ్వర శివ పంచాయతన సహిత పంచముఖ గాయత్రి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం యోగానంద సరస్వతి స్వామి వారిచే ఈ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు, నాగబంధం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, దుర్వాశుల కామేశ్వర శర్మ, ఆధ్వర్యంలో గుల్లపల్లి సంతోష్ కుమార్ శర్మ, దవాకర్ల సత్యనారాయణ శర్మ,ఇవుటూరి శర్మ, వెలవలపల్లి శంకర్ శర్మ, సంగీత సుబ్రహ్మణ్య శర్మ, వేదమంత్రాల నడుమ గోటేటి వెంకట శివ ప్రసాద్ రావు, మాధవి దంపతులు, అలాగే రెడ్డి అప్పారావు పద్మా దంపతులు, గంగిరెడ్డి వెంకటరమణ ఈశ్వరమ్మ దంపతులు, గుమ్మాల చిన్న దేవుడు లక్ష్మి దంపతులు, శిఖర ప్రతిష్ట, నాగబంధం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 12వ తేదీన ప్రారంభమైన మహా శివరాత్రి మహోత్సవాలు సద్గురు నారాయణదాసు ఆశీస్సులతో యాద శక్తి నిత్య అన్నదానం జరుగునని, ఈ మహోత్సవాలు ఈనెల 22వ తేదీన అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట, మహోత్సవం వేడుకలకు తహశీల్దార్ జె. రమేష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహా శివరాత్రి మహోత్సవాలు తో కొత్తపెంట గ్రామం ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

# అర్హులైన వారందరికి పింఛన్లు మంజూరు



నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం : అర్హులైన వారందరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 532 మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తిస్తే రీ సర్వేలో సిబ్బంది 380 మంది వరకు అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. మిగతా 160 మందికి కూడా విచారణ చేసి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులకు ఎట్టి పరిస్థితుల్లోను పింఛన్ పోదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు గొలుసు నర్సింహమూర్తి, వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళులు




కాట్రేనికోన : కాట్రేనికోన మండలం దొంతికుర్రు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పుల్వామా దాడిలో మరణించిన వీర జవానుల కు నివాళులర్పించారు. వారి సేవలు మరువలేనివని కాట్రేనికొన మండల విద్యా శాఖాదికారి చిక్కం సత్య ప్రసాద్ అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున దేశ సరిహద్దు భద్రత కోసం సైనికులు బస్సు లో ప్రయానిస్తుండగా పుల్వామా గ్రామంలో ముష్కరులు బస్సు పై దాడి చెయ్యడంతో 42 మంది జవాన్లు అమరులైనారు. ఈ దాడి జరిగి ఏడాది కావస్తున్న సందర్భంగా దొంతికుర్రు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రంలో మండల విద్యాశాఖాధికారి చిక్కం సత్యప్రసాద్ పాల్గొని అమరవీరుల చిత్ర పటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు నుద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం దొంతికుర్రు పుర విధులలో జోహార్ జోహార్ అమరవీరులు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి జాతీయ గీతం ఆలపించారు. ఈకార్యక్రమంలో జడ్పీ హై స్కూల్ హెడ్ మాస్టర్ కె. శేషగిరిరావు, ఎన్. పద్మనాభం, డి. సత్యనారాయణ మూర్తి, వీళ్ళ సుధాకర్, కడలి మంగ లక్ష్మి, జార్జి చింతారావు, బాబ్జి, పి. రాజశేఖరం, సూర్యం, ఏ.యు.ఆర్. వర్మ,గ్రామసచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సబ్సిడీ వంట గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ

# సిపిఐ(ఎం) ప్రజాసంఘాల నిరసన కార్యక్రమం



విశాఖపట్నం : గాజువాక జోన్ కమిటీ సిపిఐ (ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు పాత గాజువాక జంక్షన్ నందు సబ్సిడీ గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ పాత గాజువాక జంక్షన్ లో ప్రదర్శన . నిరసనగా వంట గ్యాస్ కొనలేక కర్ర ఉయ్యాలతో వంట అని నినాదాలతో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జి.సుబ్బారావు గారు. గాజువాక జోన్ కమిటీ సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎం. రాంబాబు. రాజేంద్ర ప్రసాద్ రామారావు. లోకేష్. కిరీటం. ఎస్.కే. నజీర్. జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి గొలగాని. అప్పారావు, ఐద్వా నాయకురాలు వై.సత్యవతి. జి..మనీ. కే.రాణి.ఎం.శ్రీదేవి. గోరి.నాగరాజు, సోమదల.గణేష్. నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి వేడుక



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రాయూనివర్శిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, టీచింగ్-నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ ముఖ్యమంత్రి మరియు తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రర్ మరియు ఎకడమిక్ డీన్ కె.వెంకటరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దామోదర సంజీవయ్య అతి పిన్న వయస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేశారు. మరియు కేంద్ర ప్రభుత్వములో అనేకమార్లు మంత్రి పదవులు నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి అని కొనియాడారు.

నాన్-టీచింగ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంప్లాయీస్ వెల్ఫేర్ అధ్యక్షులు ఎమ్.ఎస్.రవి రాజు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య రాసిన లేబర్ ప్రాబమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ పుస్తకాన్ని ఆక్స్‌ఫర్డ్ వారు ప్రచురించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ-సి, ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు పి.అర్జున్, ఎ.ఆర్.గోపాల కృష్ణ, ఎ.ఆర్.ఉమా మహేశ్వరి, జ్యోతి, సుహాసిని, ఎ.ప్రదీప్, ఎ.రవికిరణ్, సురేష్, గౌతమ్,రాజ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో

# పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు




విశాఖపట్నం : భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం జివిఎంసి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుల్వామా దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించే కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు కేతినేని సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14 2019 న పుల్వామాలో జైషే మహమ్మద్ మన సిఆర్పీఎఫ్ జవాన్ల పై దాడి చేయించి 40 మంది సైనికులను హత మార్చాడని, ఈ సంఘటనపై దేశం మొత్తం దిగ్భ్రాంతి చెందిందని సైనికుల మీద జరిగిన దాడుల్లో ఇది అతిపెద్ద దాడిగా వర్ణించవచ్చని ఫిబ్రవరి 14 జవాన్లకు అంకితం చేయాలని, ఇలాంటి రోజున ఈ దేశం కోసం అమరులైన జవాన్లను స్మరించు కుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ భావిభారత పౌరు లుగా నిలబడాలని యువతను కోరారు. ఈ దేశంలో ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం గా జరుపుకుంటూ విష సంస్కృతిని వ్యాప్తి చేస్తున్నారని దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్లకు నివాళులు అర్పించడమే నిజమైన దేశభక్తని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు లలితగారు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంతి, యోగ భారతి వ్యవస్థాపకులు పైడం నాయుడు, విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త కొప్పుల రామ్‌కుమార్, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శులు అశోక్‌కుమార్, విశ్వతేజ, కార్యవర్గ సభ్యులు నరేంద్ర, దిలీప్, యువ మోర్చా నాయకులు అరుణ్ బాబు, శంకర్, కుమార్ రాజా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయండి



సచివాలయం సిబ్బందికి సూచనలు ఇస్తున్న ప్రత్యేకాధికారి

గొలుగొండ : గ్రామ సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేయాలని మండల ప్రత్యేకాధికారి గోపిమోహన్ తెలిపారు. ఆయన శుక్రవారం చోద్యం గ్రామ సచివాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కొన్ని కారణాల వలన తొలగిన పింఛన్లు వెంటనే పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరుకు గ్రామసభలు నిర్వహించాలని కోరారు. పింఛన్లపై లబ్ధిదారులు ఆందోళన చెంద కూడదని అర్హత ఉన్న వారికి వెంటనే మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్థి పన్ను బకాయిలపై పై దృష్టి సారించండి

**జివియంసి జోన్ -4 కమిషనర్ పి.సింహాచలం**



కంచరపాలెం : జోన్ పరిధిలో ఆస్థి పన్ను బకాయిలపై పై దృష్టి సారించాలని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహా చలం పేర్కొన్నారు. ఈ మేరకు జ్ఞానపురం జోన్ -4 కార్యలయం వద్ద సచివాలయం అడ్మిన్, కార్యదర్శులతో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు.

ఫిబ్రవరి నెల ముగిసేలోపు 90 శాతం, మార్చి 15వ తేదీలోపు 100 శాతం బకాయిలు వసూలు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రజలు సహకరించి నగరాభివృద్ధికి తోర్పడాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్.ఒ.లు రమన్నారాయణ, మురళి, ఆర్ఐలు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకే జోన్ ఏ క్రికెట్ పోటీలలో రఘు ఇంజనీరింగ్ కళాశాల జట్టుకు ప్రథమ స్థానం



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి గ్రామం లో ఉన్న రఘు కళాశాల క్రికెట్ మైదానం లో జె ఎన్ టి యు కే అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీలలో జె ఎన్ టి యు కే జోన్ ఏ పరిధిలో గల శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాల నుండి సుమారు 31 జట్లు పాల్గొన్నాయి ఈ పోటీలలో రఘు ఇంజనీరింగ్ కళాశాల జట్టు ప్రథమ స్థానం గాయత్రి విద్యా పరిషత్ జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఈ పోటీల్లో విజేతలకు రఘు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్ కామేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘు కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ పిఎస్ఆర్ చౌదరి, పాల్గొన్నారు. ఈపోటీల్లో విజేతలను రఘు విద్యాసంస్థల అధినేత కలిదిండి రఘు డైరెక్ట్ కలిదిండి రాహుల్ లు అభినందించారు.

## ఏవిఎన్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులకు ఆర్మీ ఉద్యోగాలు



విశాఖపట్నం: స్థానిక మిస్సెస్ ఏ వి ఎన్ కళాశాలలో చదువుతూ ఎన్సిసి లో శిక్షణ పొందుతున్న ఆరుగురు విద్యార్థులకు ఇండియన్ ఆర్మీ లో సోల్జర్ జె.డి విభాగములో ఎంపిక కాబడ్డారు. వారు ఏ. నాగేంద్ర కుమార్, ఎ. రాంబాబు, కె. హేమంత్ కార్తీక్, పి. సాయి కృష్ణ, షేక్ చోట బాబు మరియు ప్రసాద్ అని కళాశాల ప్లేస్మెంట్ అధికారి, కెప్టెన్. డాక్టర్. చీ. రామకృష్ణ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వ్రా. వి జయ ప్రకాష్ గారు మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణతో పాటు పి టి ట్రైనింగ్ లో శిక్షణ ఇవ్వడం వల్ల మరియు ఎన్ సి సి సర్టిఫికెట్ వల్ల ఈ విజయం చేకూరిందని తెలియజేశారు. కళాశాల ఐ క్యు ఏ సి కన్వీనర్ ఆచార్య ఎస్ శ్రీనివాస్, ప్లేస్మెంట్ అధికారి కెప్టెన్ డాక్టర్ రామ కృష్ణ , ప్రిన్సిపాల్ ఆచార్య డి విజయ్ ప్రకాష్ గారు మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వీరిని అభినందించారు.

## మహావైకుంతనారాయణ యాగం నిర్వహనకు విరివిగా విరాళములు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆద్వర్యంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహా వైకుంత నారాయణ యాగం నిర్వహించుటకు గాను సామర్లకోట దేవీ శ్రీ ఫుడ్స్ అధినేత యార్లగడ్డ. వీర్రాజు సుమారు రూ.2,00,000/- ఖర్చుతో 2 యాగశాలలు మరియు పందరి నిర్మించుటకు విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్లు దామెర.కృష్ణారావు, రమణ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గులాబిలు, కరపత్రాల పంపిణీ



అక్కయ్యపాలెం : శాసనమండలిలో ఆంద్రప్రదేశ్ పరిపాలన వికేంద్రీకరణ బిల్లుకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు వ్యవహరించిన ధోరణికి,ప్రసంగాలకు, విధానాలకు వ్యతిరేకంగా, తెలుగుదేశం పార్టీ విధానాలను ఖండిస్తూ ప్రభుత్వ ప్రతిపాదనలను స్వాగతిస్తూ ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ఎన్‌హెచ్-5 జంక్షన్ వద్ద మరియు మసీదు వద్ద గులాబి పూలు మరియు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బానాల శ్రీను, సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు చల్లా ఈశ్వరావు, పైడి రమణ, పి.సునీత, బి.వై.రావు, సీనియర్ నాయకులు రేయ్యి వెంకటరమణ, పోతు సత్యనారాయణ, రాయుడు శ్రీను, కొణతాల రేవాతిరావు, గుడ్ల భాస్కర్ రెడ్డి, నాంభాళ ఈశ్వరావు,షేఖ్ బాబ్జి, పద్మారెడ్డి, రవిబాబు, కె.సుశీల, స్వామి, రాధ, మాలతి, కె.రమణమ్మ, పి.పద్మ, అమ్మాజీ, భద్రాచారి, రత్న, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది మాధవరావు ఇకలేరు...



విశాఖపట్నం: ప్రముఖ న్యాయవాది, గాయకుడు ఎం.మాధవరావు (63) గురువారం తెల్లవారు జామున చెంగలరావు పేటలో గల తన నివాసం వద్ద కన్నుమూశారు. ప్రఖ్యాత లలిత గీతాల రచయిత, న్యాయవాది రామకోటి తనయుడైన మాధవరావు చిన్నతనం నుంచి తండ్రి ఆలోచనలను పుణికి పుచ్చుకున్నారు. న్యాయవాదిగా, రచయితగా, గాయకుడిగా, రసధ్వని సంస్థ స్థాపకుడిగా వివిధ రంగాలకు విశిష్ట సేవలందించారు. ఆయన సేవల్ని గుర్తించి విశాఖరత్న, మెలోడీ క్రియేటర్స్, సాయి సుధామయి, స్నేహాంజలి వంటి సంస్థల ద్వారా సత్కారాలు పొందారు.

ఆయన మరణ వార్త తెలిసి వివిధ సంఘాల ప్రతినిధులు ఎస్.ఏ. జాన్, కొణతాల రాజు, చెన్నా తిరుమలరావు, ఎస్.ఎస్.ఎన్.రాజు, మెలోడీ సత్యనారాయణ, మధుపాడ రమణి, రైల్వే ప్రసాద్, ఎస్.జగదాంబ, పుండరీ కుమార్, పల్లా వెంకటేష్ మాస్టర్, నన్నపనేని మల్లిక బి.ఎస్.చంద్ర శేఖర్ లతో పాటు న్యాయవాదులు పి.ఎస్.నాయుడు,బండారు రామకృష్ణ, యం.ఏ. రసూల్, ఎల్.సత్యానంద్, వి.ఏ.ఆర్ రెడ్డి ఇంకా పలువురు న్యావవాదులు, కళాకారులు పాల్గొన్నారు. ఆయనకు కుమారుడు,కుమార్తె ఉన్నారు. భార్య ఐదేళ్ల క్రితం కన్నుమూశారు. మధ్యాహ్నం జ్ఞానాపురం హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

## పాకిస్తాన్ ఉగ్రమూకల దాడిలో అమరులైన వీర జవానులకు ఘన నివాళులు అర్పించిన వైసీపీ నాయకులు



అన్నవరం: తూ.గో.జిల్లా స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గత సంవత్సరం ఫిబ్రవరి14వ తేదీన పాకిస్తాన్ ఉగ్రమూకలు జరిపిన దాడిలో అమరులైన భారత జవానులకు అన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.

స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారికి పుష్పాంజలి ఘటించి 5 నిమిషాలు పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎండనక,వాననక బోర్డర్లో కాపలా కాస్తూ,కుటుంబాన్ని వదలి దేశ రక్షణకు పాటుపడుతున్న మన వీరజవాన్ల సేవలు మారువలేనివని తెలిపారు.దాడిలో అసువులు బాసిన జవాన్ల ఆత్మలకు శాంతి చేకూరాలని,వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాయవరపు.భాస్కరరావు, కొండ పల్లి.అప్పారావు, దారా.వెంకటరమణ,దడాల. సతీష్,కొల్లు.చిన్న,బిఎస్వీ ప్రసాద్,అల్లాడ. సూరి బాబు, సోము.సురేష్, పలివెల.సతీష్, బొబ్బిలి. వెంకన్న,దాసరి.శంకర్,ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన మంత్రి విశ్వరూప్



అమలాపురం: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి ప్రతిభా అన్వేష పరీ పరీక్ష (ఎన్‌టిఎస్‌ఇ)లో కోనసీమ మొత్తం మీద అమలాపురం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మట్టా మోహన అభిలాష్ - 6 , కుసును హ ృత్విక్ రాజేష్-6, మంగిపూడి వంప్రణీత్-5 ర్యాంకులతో వేరెవ్వరికీ సాధ్యంకాని ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా అమలాపురం శాసనసభ్యులు సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు పినిపే విశ్వరూప్‌ను విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యం కలవగా అతి క్లిష్టమైన ఈ ఎన్‌టిఎస్ఇ పరీక్షలో ర్యాంకులు సాధించడం అభి నందనీయమని మంత్రి అన్నారు. ఈ విజయం ద్వారా శ్రీ చైతన్య అవలంభి స్తున్న విద్యావిధానం , ఉపాధ్యాయుల క ృషి, విద్యార్థుల మొక్కవోని కఠోర శ్రమ అవగతమవుతుందన్నారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్దులకు ఆశీస్సులు అందజేస్తూ శ్రీచైతన్య పాఠ శాల మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వసు విద్యార్థులను ఆశీస్సులు అందజేసిన మంత్రి విశ్వరూప్‌కు క ృతజ్ఞతలు తెలిపారు. మారుతున్న పరీక్షల ద ృష్టా విద్యార్థులను దానికి తగినట్లుగా తయారు చేయగలుగు తున్నామని , రాబోయే విద్యాసంవత్సరంలో మరిన్ని ర్యాంకులతో విద్యార్థులనున తయారు చేయగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ టి శ్రీనివాస్, ఎఓ రాంబాబు, డిప్యూటీ డీన్ జానకీరామ్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి జి శ్రీనివాసరావు, టెన్త్ ఇన్‌ఛార్జి ఎం ప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



విశాఖ బీచ్ రోడ్డులో బ్లూబెల్స్ ప్లే స్కూల్, షైనింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ, ఎక్స్‌ట్రీమ్ డాన్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14, 2019న జరిగిన పుల్వామా దాడిలో అశువులు బాసిన భారత జవాన్లకు, వారి కకుటుంబాలకు మద్దతుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన దృశ్యం



## చిప్పాడ గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో 29 లక్షల తో వివిధ సామాజిక భవనం, మిని వాటర్ ప్లాంట్, తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను దివీస్ జి. ఎమ్. వై. ఎస్. కోటేశ్వరరావు శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో దివీస్ అసిస్టెంట్ మేనేజర్ పి శ్రీనివాసరావు, సీ ఎస్ ఆర్ ఆఫీసర్ ఈ శ్రీనాగరాజు, కె. నరసింహారావు, వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన శ్రీ అమ్మాన్ శక్తి పీఠాదిపతి



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారిని శుక్రవారం విజయవాడకు చెందిన శ్రీ అమ్మాన్ శక్తిపీఠాధిపతి కరుమారిదాస్ స్వామిజీ దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.ఆయన విశాఖపట్నంలో లోక కళ్యాణార్థం మాఘపౌర్ణమి రోజున లక్ష్మి కుబేర యజ్ఞం నిర్వహించి విజయవాడ వెళుతున్న సందర్భంగా శ్రీ మార్గ మధ్యలో అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివార్ని దర్శించారు.

## ఏ విధమైన హామీ లేకుండానే ఎస్‌బిఐలో ముద్ర లోన్స్



అమలాపురం: కోనసీమ వాసులకు శుభవార్త. కోనసీమ స్టేట్ బ్యాంక్ వారు ముద్రలోన్ పథకం క్రింద చిరు వ్యాపారులకు వ్యాపారం నిమిత్తం ద్విచక్ర వాహన కొనుగోలుకు, పాసింజర్ ఆటోలకు, కొబ్బరి మరియు ఇతర రవాణా నిమిత్తం మిని ట్రక్కులకు, అన్ని రకాల ట్రావెల్స్ వాహనాలకు ఎక్స్ ఫ్యాక్టరీ ధరపై 75శాతం రుణం పొందవచ్చని ఎస్‌బిఐ రీజనరల్ మేనేజర్ వి.నరసింహమూర్తి తెలిపారు. డ్వాక్రా మహిళలకు చిరు వ్యాపారం, చేతి వృత్తులకు, ముద్రలోన్ క్రింద రూ.లక్ష వరకు రుణం పొందవచ్చన్నారు. ఈ రుణాలకు ఏ విధమైన స్థిర, చర హామీ అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ మేనేజర్ నరసింహమూర్తి కోరారు.

## పరిసరాలను పరిశుభ్ర పరచాలి-ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం ఏలీమ్ బిఇడి కళాశాల విద్యార్థులచే జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు ఇనాగర్‌లో కార్యాక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ కార్యదర్శి గ్రామ రెవిన్యూ అధికారి పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, ఏలీమ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాంబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపులో 7 రోజులు ప్రోగ్రాం జరుగుతుందన్నారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క సమస్యను పరిష్కరించి గ్రామ పరిస రాలు పరిశుభ్ర పరచాలని, దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, గ్రామ సచివాలయ వాలంటీర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మెండి శ్రీనివాసరావు, బి చంద్రశేఖర్, జెవిపి సత్యనారాయణ, విద్యార్థులు ఇందు, బి లక్ష్మీ, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలు మరువలేనివి

అమలాపురం: దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు మరువలేనివి, వారికి కృతజ్ఞతలు తెలియజేయడం మన నైతిక బాధ్యత అని ఎస్‌కెబిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్ వెంకటరమణ అన్నారు. స్థానిక ఎస్‌కెబిఆర్ కళాశాలలో స్టాండింగ్ ఫర్ ది నేషన్ అనే కార్యక్రమం క్రింద దేశ రక్షణలో అమరులైన 40 మంది సిఆర్‌పిఎఫ్ జవానులకు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అంజలి ఘటిస్తూ నివాళి అర్పించారు. అనంతరం జతీయ గీతాని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డా జన సత్యనారాయణ, ఎన్‌సిసి అధికారులు డా పాపారావు, డా.శర్మ, కనకదుర్గ, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. వెంకటేశ్వరరావు,, గంగాధరరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్యమత ప్రచారం పెచ్చుమీరుతోంది..

# త్వరలో తమిళనాట ధర్మ ప్రచారం

- చెన్నయ్ పర్యటనలో ప్రకటన
- శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి
- 108 రోజులపాటు సాగే యాగానికి శ్రీకారం



విశాఖ సిటీః విశాఖ శారదాపీఠం త్వరలో తమిళనాడులో సైతం హిందూ ధర్మ ప్రచారం చేపట్టబోతుందని ప్రకటించారు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, పుణ్యక్షేత్రాలకు నిలయంగా ఉన్న తమిళనాడులో అన్యమత ప్రచారం మితిమీరి పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగునాట రెండు దశాబ్దాలుగా విశాఖ శారదాపీఠం హిందూ ధర్మ ప్రచారం చేస్తోందని గుర్తు చేశారు. విదేశీ మతాలు మతమార్పిడులు చేస్తుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపైనా ఉందన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులోని శారదా పీఠం భక్తులను సమాయత్తపరుస్తున్నట్లు చెప్పారు. మే నెల నుంచి తమిళనాట హిందూ ధర్మ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చెన్నయ్ వెళ్ళారు. చెన్నైలోని కంచి కామకోటి పీఠం ఆశ్రమ ప్రాంగణంలో చేపట్టిన సుబ్రహ్మణ్య త్రిశతి శత్రుసంహార యాగాన్ని ప్రారంభించారు. 108 రోజులపాటు సాగే యాగంలో స్వామీజీ గణపతి హోమంలో పాల్గొన్నారు.

మే 31న ఈ యాగం పూర్ణాహుతి నిర్వహిస్తారు. అలాగే స్వామి స్వరూపానందేంద్ర చెన్నయ్ టీ-నగర్ లో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని కూడా సందర్శించారు. పండితులు స్వామీజీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామీజీ వెంట తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ శేఖర్ రెడ్డి, దినమల్లర్ పత్రిక సంపాదకులు గోపాల్ జీ, టీటీడీ తమిళనాడు సలహామండలి సభ్యులు, శంకరసేన సభ్యులు ఉన్నారు.



# తపన, పట్టుదలతో లక్ష్య సాధన

పర్యాటక శాఖా మంత్రి శ్రీనివాసరావు



మాకవరపాలెంః ఉన్నత లక్ష్యాలను సాధించాలన్న తపన, పట్టుదల, ఆలోచన ఉంటే జీవితంలో ఏదైనా సాధించ వచ్చునని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మాకవరపాలెంలో గల అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో రెండు రోజుల పాటు జరిగే నైపుణ్య 2కె20 జాతీయ స్థాయి టెక్నికల్ సెమినార్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని విద్యార్థులు వారు అభ్యసిస్తున్న విద్యతో పాటు అదనంగా సంకేతిక పరిజ్ఞానం అందించేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు హార్డ్ వర్క్ చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని అన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె.రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ తెలివితేటలు ఉంటాయని వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించుకుంటే అనుకున్నది సాధించ గలరన్నారు. మంచి అలవాట్లను, మంచి ఫ్రెండ్స్ తో స్నేహం చేయడం, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ టైంవేస్ట్ చేయకుండా కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించడం ద్వారా మున్ముందు ఉన్నత స్థాయిలో సంతోషంగా ఉంటారన్నారు.

గంగవరం పోర్టు సీఈవో ఎం.సాంబశివరావు మాట్లాడుతూ కాలుష్యానికి దూరంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అభ్యసిం చడం ఇక్కడున్న ప్రతిఒక్కరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఐఐటి భువనేశ్వర్ మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ సదానంద సాహూ, ఎన్ఐటి వరంగల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎస్ జి సంజీవి, అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు, ఫాక ల్టీలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### తామరం హైస్కూల్‌ను సందర్శించిన మంత్రి



శుక్రవారం మధ్యాహ్నాం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తామరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించి మెనూ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్నాం భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రుత్తల సత్య నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యువతులు ఆకర్షణకు గురి కావద్దు

అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై ఫిర్యాదు చేయండి

మహిళలు దిశ యాప్ సేవలు పొందాలి

ఎయిర్ పోర్ట్ ఎస్ .ఐ సునీత



కంచరపాలెం : యువతులు ప్రేమ పేరుతో ఆకర్షణకు గురి కావద్దని ఎయిర్ పోర్ట్ ఎస్ .ఐ సునీత విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సచివాలయం మహిళా పోలీసు ల ఆధ్వర్యంలో మర్రిపాలెం ప్రతిభ మోడల్ స్కూల్ లో శుక్రవారం ఉదయం మహిళా చట్టాలపై విద్యార్థినిలకు నిర్వహించిన అవగహన కార్యక్రమంలో పాల్గున్న ఆమే మాట్లడుతూ మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పేట వేస్తూ కఠిన మైన చట్టాలు తీసుకు వచ్చాయని గుర్తు చేసారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశ యాప్ ను తమ మొబైల్ ఫోన్ లలో డౌన్ లోడ్ చేసుకొని తక్షణ పోలీసు ల సేవలను పొందాలని కోరారు .

అదేవిదంగా బస్సు షెల్టర్ ల వద్ద మహిళలు వెళ్లే చోట్ల ఎవరైన అసభ్యకరంగ ప్రవర్తించిన అనుమానితు సంచరించిన తక్షణం సమీప పోలీస్ స్టేషన్ లకు గాని లేక దిశ యాప్ లో కానీ సమాచారంఅందించాలని సూచించారు .

కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీసు లు ఆర్ .భవానీ , డి.దేవి , జి .స్వప్న , ఎస్ .అనుజా స్కూల్ కరస్పాండెంట్ డి .వి. శ్రీను , ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీను పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గున్నారు .

# పరిశోధనల్లో నైతికత, విలువలు భాగం కావాలి

ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు




ఆంధ్ర విశ్వకళాపరిషత్ : పరిశోధనల్లో నైతికత, విలువలు భాగం కావాలని ఏయూ అకడమిక్ డీన్, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకట రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ పొలిటికల్‌సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ సమావేశ మందిరంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ తో నిర్వహిస్తున్న 'రీసెర్చ్ మెథడాలజీ ఫర్ ఎస్సీ, ఎస్టీ పీహెచ్‌డి స్టూడెంట్స్ ఇన్ సోషల్ సైన్సెస్'ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధనల్లో నవ్యత, నాణ్యత కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ రీసెర్చ్ సదరన్ రీజినల్ సెంటర్ గౌరవ సంచాలకులు ఆచార్య వి.ఉషా కిరణ్ మాట్లాడుతూ పరిశోధనల్లో సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పరిశోధకుడు తనకు ఆసక్తి కలిగిన రంగంలో పరిశోధన సమస్యను ఎంపిక చేసుకోవాలన్నారు. పరిశోధకులకు ఐసిఎస్ఆర్ నుంచి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతోం దన్నారు.

పరిశోధకులకు, ఆచార్యులకు అవసరమైన శిక్షణ తరగతుల నిర్వహణకు సహకారం అందిస్తామన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్లేగరిజం నివారణకు అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. శిక్షణ కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ పి.ప్రేమానందం మాట్లాడుతూ పరిశోధకులకు ఉపయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వారం రోజుల శిక్షణ తరగతులను పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విశాఖను ముందంజలో నిలపాలి



విశాఖపట్నం: దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్మార్ట్ సిటీల ఎంపికలో విశాఖ ముందజలో నిలుస్తుందని మహావిశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ జి.సృజన తెలిపారు. శుక్రవారం ఉదయం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేశంలో 114 నగరాలు ఈ పోటీలో ఉన్నందున రాష్ట్రంలో విశాఖ, కాకినాడ, విజయవాడ, తిరుపతి నగాలు పోటీ పడుతున్నాయన్నారు. ఈ పోటీలలో భాగంగా జీవీఎంసీ తరపున అన్ని అర్హతలతో కూడిన నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనలో 70 శాతం సఫలీకృతులయ్యామని, రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం మెరుగు ఇలా అన్ని విధాలుగా విశాఖ నరగం స్మార్ట్ నగరాలల ఎంపికలో అన్ని అర్హతలు సంపాదించుకుంటుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. జూన్ నాటికి ఈ ర్యాంక్ ప్రకటన వెలువడుతుందన్నారు.

# అవినీతి రహిత పాలన అందిస్తాం

రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: అవినీతి రహిత పాలనను అందించడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో మంత్రి పాత్రికేయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, పారదర్శక పాలనను అందిస్తున్నారని, తమను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు మంచి పాలనను అందించే బాధ్యతతో పని చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. అవినీతి ఎవరు చేసినా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకోసం, అత్యాచారం చేసిన వారికి త్వరితగతిన శిక్షను అమలు చేసే దిశగా దిశ చట్టాన్ని చేయడం జరిగిందన్నారు. సుపరిపాలన అందించడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ళనాని పర్యటన:

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి ఆళ్ళనాని శనివారం జిల్లాకు విచ్చేయనున్నట్లు మంత్రి ధర్మాన కృష్ణ దాస్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల స్థితిగతులను తెలుసుకోవడానికి, ఆయన ఉద్దానం ప్రాంతంలో పర్యటిస్తారని తెలిపారు. పలాసలో 200 పడకల ఆసుపత్రి భవనం ప్రారంభించడానకి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

పర్యాటక, సాంస్కృతిక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు




మధురవాడ: రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధికి, చేతి వృత్తి పని వారల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం శిల్పారామంలో క్రాఫ్ట్ బజార్‌ని ఆయన వి ఎం ఆర్ డి ఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాస్ తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హస్తకళలు భారతీయ సంస్కృతిలో భాగమని, ప్రాచీన కాలం నుండి మన దేశంలో అనేక రకాల హస్తకళలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి అని తెలిపారు. ఆధునిక నాగరికత ముసుగులో వీటి ప్రాముఖ్యత మరుగున పడుతున్న నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని ముఖ్యంగా రాష్ట్రంలోని హస్త కళలను ప్రపంచ మార్కెట్ రంగంలోనికి తీసుకువెళ్లి కళా శిల్పులను ఆర్థికంగా ఆదుకునే విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా నిపుణులైన కళాకారులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రాచీన కళలు హస్తకళలను ప్రోత్సహించేందుకు వాటికి ప్రాచుర్యం కలిగించేందుకు ఇటువంటి ఎగ్జిబిషన్లు నిర్వహించి వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించడం, ప్రజలందరికీ దగ్గర చేయడం చేస్తున్నామన్నారు. దీనిమూలంగా దళారీ వ్యవస్థ తగ్గుతుందని ప్రజలందరికీ అన్ని ప్రాంతాలవారికి అన్ని రకాల వస్తువులు సామాగ్రి సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. వి ఎం ఆర్ డి ఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతిని రక్షించుకునేందుకు, వృత్తి కళాకారుల ఆర్థిక ప్రోత్సాహం, శారీరక ఆరోగ్యం కొరకు హస్తకళల ద్వారా రూపొందించిన వస్తువులను ప్రజలు అందరూ తప్పక కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. సున్నితమైన సూక్ష్మమైన అద్భుతమైన తయారీలను మనకందించిన కళాకారులకు ఎంతో రుణపడి ఉంటామన్నారు. శిల్పారామం ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. జయరామ్ మాట్లాడుతూ ప్రదర్శనలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రఖ్యాతి గాంచిన హస్తకళల తో పాటు దేశంలోని కేరళ తమిళనాడు కర్ణాటక రాజస్థాన్ పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల నుండి హస్తకళల తయారీ చీరలు, వస్త్రాలు, అలంకరణ సామగ్రి, గృహోపకరణ సామాగ్రి, గిఫ్ట్ ఆర్టికల్స్ 40 స్టాల్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రాఫ్ట్ బజార్ 14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉ.గం.11-00ల నుండి రాత్రి గం.9-00 ల వరకు ప్రదర్శన అమ్మకము ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పి. భక్తర్, శిల్పారామం ఏవో విశ్వనాధ రావు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com